




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 127 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం గురువారం 19 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 127 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM THU 19 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# నోటు ఇస్తేనే సేవలు..

## తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో అవినీతి దూకుడు







**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 18:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మున్సిపాలి టీలో అవినీతి వ్యవస్థపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైస్థాయి నుంచి కిందస్థాయి వరకు "నోటు పట్టు – పని పట్టు" అనే విధానం అమలవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ ప్రజలకు అందా ల్సిన సేవలు కూడా లంచాలకే పరిమితమవు తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.లంచం ఇస్తే చకాచకా పని... ఇవ్వకపోతే ఫైల్ మూలనమున్సిపాలిటీలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే– లంచం ఇచ్చిన వారి ఫైళ్లు వేగంగా కదులుతున్నాయి. వారం రోజుల్లోనే సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయి. అగ్ర తాంబూలం ఇచ్చి "పువ్వుల్లో పెట్టినట్టు" గౌరవంగా సర్టిఫికెట్లు అందజేస్తున్నారని బాధితులు చెబుతున్నారు.అదే లంచం ఇవ్వని వారి ఫైళ్లు కార్యాలయ మూలన పడేసి, నెలలు గడిచినా కదలడం లేదని ఆరోపిస్తున్నారు.

**ఏసీబీ ట్రాప్ భయం... అయినా మారని వ్యవహారం**

ఇటీవల ఏసీబీ నిర్వహిస్తున్న ట్రాప్ కేసులు రాష్ట్రవ్యాప్తంగా అధికారుల్లో కొంత భయం కలిగించినప్పటికీ, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో మాత్రం పరిస్థితి పెద్దగా మారలేదని స్థానికులు చెబుతున్నారు. లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారులు ఇతర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ, ఇక్కడ మాత్రం అదే పాత విధానం కొనసాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. "ఎప్పుడు ఏసీబీ ట్రాప్ పడుతుందో" అన్న భయం ఉన్నప్పటికీ, కొందరు అధికారులు దాన్ని లెక్కచేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

జవాబుదారీతనం అవసరం

ప్రస్తుతం అధికారులపై సరైన పర్యవేక్షణ లేకపోవడం కొందరు కీ రోల్ లో ఉన్న అధికారుల వల్ల అవినీతి పెరుగుతోందని ప్రజలు అంటున్నారు.

లంచం తీసుకున్నా, ఫైళ్లు క్లియర్ చేయడం లో ఆలస్యం చేసినా చర్యలు లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చుతోంది.

1. సడెన్ ఏసీబీ ట్రాప్‌లు పెంచాలి (ఏసీబీ) తరచూ డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి లంచగొండితనంపై కఠిన చర్యలు తీసుకోవాలి.
2. ఆన్‌లైన్ సేవలు తప్పనిసరి చేయాలి సర్టిఫికెట్లు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా జారీ చేసే విధానం అమలు చేయాలి.
3. టైమ్ బౌండ్ సర్వీసులు ప్రతి సేవకు గడువు నిర్ణయించి, ఆలస్యం అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.
4. ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం ప్రజలు సులభంగా ఫిర్యాదు చేసే విధంగా టోల్ ఫ్రీ, ఆన్‌లైన్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి.
5. కఠిన చర్యలు లంచం నిర్ధారణ అయితే వెంటనే సస్పెన్షన్, డిపార్ట్మెంటల్ విచారణ చేపట్టాలి.

**ప్రజల విజ్ఞప్తి :**

ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ )తక్షణమే తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో ప్రత్యేక దృష్టి సారించి ట్రాప్‌లు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ముగింపు:

"లంచం ఇస్తేనే పని" అనే పరిస్థితి కొనసాగితే ప్రజాస్వామ్యంపై నమ్మకం దెబ్బతింటుందని, ఆ దిశ గా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో అవినీతి నిర్మూలన కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### కోర్లేషన్ సర్టిఫికెట్‌కు ఫిక్స్ రేట్లు

**అత్యవసరంగా 24 గంటల్లో కావాలంటే రూ.15,000 - రూ.20,000**

**సాధారణంగా 10- 15 రోజుల్లో కావాలంటే రూ.5,000 - రూ.7,000**

**లంచం లేకుండా ఫైల్ ముందుకు కదలని పరిస్థితి నెలకొంది.**

**మండల రెవెన్యూ కార్యాలయాల్లో కూడా అదే పరిస్థితి**

**మున్సిపాలిటీతో పాటు మండల రెవెన్యూ కార్యాలయాల్లో కూడా లంచం లేకుండా పనులు జరగడం కష్టమైందని బాధితులు వాపోతున్నారు. ప్రతి చిన్న పనికీ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అంటున్నారు.**

---

పోలవరం నిర్వాసితుల త్యాగం మరువలేనిది..

## వారిని గుండెల్లో పెట్టుకుంటాం



- పోలవరం నిర్వాసితులకు మూడో విడతగా రూ.226 కోట్ల పరిహారం విడుదల
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాజెక్టు 6-7 ఏళ్లు ఆలస్యమైందన్న సీఎం చంద్రబాబు
- వారంలో కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి
- 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు రూ.1943 కోట్లు అందించిన ప్రభుత్వం
- ప్రభుత్వ సాయంతో తమ జీవితాలు బాగుపడ్డాయని నిర్వాసితుల హర్షం

పెన్ పవర్ డెస్క్:పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని, భూములు, ఇళ్లు త్యాగం చేసిన వారిని తమ ప్రభుత్వం గుండెల్లో పెట్టుకుని చూసుకుం టుందని సీఎం చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. వారి త్యాగఫలితంగానే రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు సాకారం అవుతోందని అన్నారు. ఈరోజు తన క్యాంపు కార్యాలయంలో

- మిగతా2లో

---

## లాకప్‌లో నన్ను శారీరకంగా, మానసికంగా హింసకు గురి చేశారు

- తనను 18 రోజులు సెంట్రల్ జైల్లో ఉండేలా చేశారన్న అంబటి
- తన ఇంటిపై దాడి జరుగుతుంటే పోలీసులు అడ్డుకోలేదని మండిపాటు
- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శ



పెన్ పవర్ డెస్క్:సత్తెనపల్లి, నల్లపాడు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్లలో తనపై నమోదైన అక్రమ కేసుల విషయంలో పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇచ్చే అవకాశం

- మిగతా2లో

---



## 71 ఎకరాల వక్ఫ్ భూమిపై నారా లోకేశ్ కన్ను పడింది

- పరిశ్రమల పేరుతో వక్ఫ్ భూములు లాక్కునేందుకు జీవో ఇచ్చారన్న అంజాద్ బాషా
- 50 ఏళ్లు దాటిన ముస్లింలకు పెన్షన్ ఇస్తానన్న చంద్రబాబు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్న
- ముస్లింల విషయంలో చంద్రబాబుది ద్వంద్వ వైఖరి అని విమర్శ

పెన్ పవర్ డెస్క్:ముస్లింల పట్ల చంద్రబాబుకు ఉన్నది కపట ప్రేమ అని వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా విమర్శించారు. జగన్ హయాంలో మైనారిటీల సంక్షేమం కోసం రూ. 24,304 కోట్లు ఖర్చు చేశారని కొనియాడారు. ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు గౌరవ

- మిగతా2లో

---



## ఢిల్లీలో ఎదురుపడిన సీఎం రేవంత్ రెడ్డి, వైసీపీ నాయకురాలు రోజా

- ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి
- నితిన్ గడ్కరీని కలవడానికి పార్లమెంటుకు వచ్చిన రోజా
- పార్లమెంట్ భవనంలో ఎదురుపడిన రేవంత్ రెడ్డి, రోజా
- షేక్ హ్యాండ్ ఇచ్చి పరస్పరం పలకరింపు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా ఢిల్లీలో ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారు షేక్ హ్యాండ్ ఇచ్చుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో

- మిగతా2లో

---



## విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలపై అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన

- పార్లమెంటులో లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన అశ్వినీ వైష్ణవ్
- జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నిమాయకాలు పూర్తయినట్లు వెల్లడి
- జోన్ ప్రధాన కార్యాలయం భవనం పునాది పనులు పూర్తయ్యాయన్న కేంద్రమంత్రి

పెన్ పవర్ డెస్క్:రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. విశాఖ రైల్వే జోన్‌పై ఎంపీలు అడిగిన ప్రశ్నకు, ఆయన పార్లమెంటులో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

- మిగతా2లో

---

## సౌదీ, ఖతార్, యూఏఈలోని చమురు, గ్యాస్ కేంద్రాలపై కొన్నిగంటల్లో దాడులు చేస్తాం

- ఇరాన్‌లోని అతిపెద్ద గ్యాస్ ఫీల్డ్ అయిన సౌత్ ఫార్స్ మౌలిక సదుపాయాలపై దాడి
- దీనికి ఇజ్రాయెల్, అమెరికా కారణమని ఇరాన్ ఆరోపణ
- ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామన్న ఇరాన్
- పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలకు ఇరాన్ హెచ్చరికలు జారీ

పెన్ పవర్ డెస్క్:సౌదీ అరేబియా, ఖతార్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ లోని చమురు, గ్యాస్ మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. తమ ఇంధన మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులకు ప్రతికారం తీర్చుకుం టామని తెలిపింది. గల్ఫ్ దేశాల్లోని తమ కేంద్రాల నుంచి అమెరికా తమపై దాడులు చేస్తుండటంతో, పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలకు ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఆ దేశానికి చెందిన టెహ్రాన్ టైమ్స్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది.

- మిగతా2లో



---



## బాబాయ్‌ని చంపిన అబ్బాయిలకు జైలు ఖాయం

- వివేకా హత్య కేసులో దోషులను కాపాడేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్‌తోనే అవినాశ్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారని విమర్శ
- కడప సీటు కోసమే హత్య జరిగిందన్న షర్మిల వాంగ్మూలంపై జగన్ మౌనాన్ని ప్రశ్నించిన అనురాధ
- దోషులను కాపాడేందుకు వివేకా వ్యక్తిత్వాన్ని కించపరచడం దారుణమని వ్యాఖ్య
- బాబాయ్‌ని చంపిన వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరిక

- మిగతా2లో

---




### 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురుతో

## భారత్ చేరుకున్న 'జగ్ లాడ్కీ'

- గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకున్న 'జగ్ లాడ్కీ'
- ఫుజైరాలోని పోర్టులో లోడ్ అయిన 'జగ్ లాడ్కీ'
- ఫుజైరాలో టెర్మినల్‌పై ఇరాన్ దాడి సమయంలో చమురు నింపుకుంటున్న 'జగ్ లాడ్కీ'

పెన్ పవర్ డెస్క్:భారత జెండా కలిగిన 'జగ్ లాడ్కి' అనే ముడి చమురు నౌక బుధవారం గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుండి వచ్చిన ఈ నౌకలో 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉంది. ఈ నౌకను ఫుజైరా పోర్టులో లోడ్ చేశారు. 'జగ్ లాడ్కి' మొత్తం

- మిగతా2లో




## పంచాంగం ప్రాధాన్యత

"కాల సృజతి భూతాని, కాలస్సంహరతే ప్రజా: కాలము చరాచర సృష్టికి, సృష్టి అంతానికి మూలాధారం. అందుకే కాలాన్ని దైవంగా భావిస్తారు. అలాంటి కాలాన్ని గురించి తెలుసుకు నేందుకు ఉపయోగపడే సాధనమే పంచాంగము. పంచాంగము అనగా పంచ+అంగము. కాలము యొక్క ప్రధాన అంగాలైన, విభాగాలైన తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము అనే అయిదు అంగముల గురించి తెలుపుతుంది, కనుకనే పంచాంగము అని నమాంకితమైంది. మనం ప్రస్తుతం వాడుతున్న క్యాలెండర్ తేదీలు, మాసాలు, సంవత్సరాలను సూచిస్తుంది. ఋగ్వేదంలో నక్షత్ర ప్రస్తావన ఉంది. పంచాంగం గ్రహ గణితానికి మూలమైన, సూర్య సిద్ధాంతం 10వ శతాబ్దంకు ముందు పేర్కొన బడింది. విక్రమ శకాన్ని ఉత్తర, పశ్చిమ భారతావనిలో, నేపాల్ లో అనుసరిస్తారు. అలాగే శాలి వాహన శకమును దక్షిణ భారత దేశంలో, మహారాష్ట్ర, గోవా, ప్రాంతాలలో ఆచరిస్తారు. పూర్ణిమతో మొదలయ్యే నెలను పూర్ణిమాంత మాసమని, అమావాస్యతో పూర్తయ్యే మాసాన్ని అమాంత మాసమని అంటారు. మన దేశంలో అధిక ప్రదేశాలలో పూర్ణిమాంత మాసం వాడుకలో ఉంది. మనం అనుసరిస్తున్న కాలం ఆరు భాగాలుగా విభజితమైంది. సంవత్సరం, ఆయనము, ఋతువు, మాసం, పక్షం, దినం.ఇక వివిధ సంవత్సరాలను పరిశీలిస్తే....(1). చంద్రుని గమనం ఆధారంగా చైత్ర శుక్ల పాడ్యమి మొదలుకొని ఫాల్గుణ కృష్ణ అమావాస్య వరకు గల కాలాన్ని చాంద్రమాన సంవత్సరం అంటారు. (2). సూర్యుడు మేష రాశిలో ప్రవేశించి మీన రాశి వరకు సంచరించే కాల ప్రమాణాన్ని సౌరమాన సంవత్సరం అంటారు. (3). 30 రోజులకు ఒక నెల చొప్పున 360 రోజులతో పన్నెండు మాసాలు కలిగి ఉండేది సావన మాస సంవత్సరం. (4). అశ్విని నుండి రేవతి వరకు కలిగిన, నక్షత్రాల మీదుగా చంద్రుడు సంచారం చేసే కాలాన్ని ఒక నెలగా, ఇలా పన్నెండు నెలలు అంటే 324 రోజులు కలిగిన కాలం నాక్షత్ర మాన సంవత్సరం.(5). గురువు ఒక రాశిలో ప్రవేశించి ఆ రాశిలో ఉండే కాలానుగుణ్యాన్ని బార్హస్పత్యమాన సంవత్సరం అంటారు. ఇక ఆయనాల విషయానికి వస్తే, ప్రతి సంవత్సరం ఉత్తర, దక్షిణాయనాలు రెండు ఉంటాయి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన దినం నుండి కర్కాటకం లో ప్రవేశించే వరకు ఉత్తరాయణం, తిరిగి మకరంలో ప్రవేశించే వరకు దక్షిణాయనం. ప్రతి రెండు మాసాలకు కలిపి ఒక ఋతువు. సంవత్సరానికి ఆరు ఋతువులు. చాంద్ర మానం ప్రకారం శుద్ధ పాడ్యమి నుండి అమావాస్య వరకు ఒక మాసం. అవి సంవత్సరానికి పన్నెండు ఉంటాయి. మాసానికి శుక్ల, కృష్ణ రెండుపక్షాలు. దినం అనగా సూర్యోదయం నుండి మొదలై తిరిగి సూర్యోదయంతో ముగిసేది. గ్రహాల పేర్లు ఆధారంగా దినాలకు పేర్ల నిర్ణయాలు జరిగాయి. గణనకు సంబంధించి, అవసరమైన సిద్ధాంత భాగం, ఖగోళ విజ్ఞానం పై ఆధారపడి ఉంటుంది. ఇదే పంచాంగ గణనకు మూలాధారం. గణనకు సంబంధించిన అంశాలను వివరించేవి సిద్ధాంత గ్రంథాలు. సూర్య: పితామహో వ్యాస: వసిష్ఠోత్రి పరాశర: కాశ్యపో నారదో గర్గ: మరీచిర్మనురంగిరా: లోమశ: పౌలిశశ్చైవ చ్యవనో యవనో భృగు: శైనకోష్టాదశ హ్యేతే జ్యోతిష శాస్త్ర ప్రవర్తకా: అని మన ప్రాచీన జ్యోతిష సిద్ధాంత కారుల గురించి శ్లోకాధారం. తర్వాతి కాలంలో, భాస్కరాచార్యుడు, వరాహమిహిరుడు, బ్రహ్మ గుప్తుడు, ఆర్యభట్టు తదితర సిద్ధాంత గ్రంథ కర్తలు ఎందరో ఉన్నారు. వరాహ మిహిరుడు తదితరులు పంచాంగ రూపంలో రాయడానికి అవసరమైన, విధానాలను రూపొందించారు. వాటిని తంత్ర గ్రంథాలు అంటారు. గణేశ దైవజ్ఞాది పండితులు కరణ గ్రంథాలను రచించారు. పంచాంగ గణన సులభం చేశారు. ప్రస్తుత కాలంలో, గ్రహలాఘవం, గణకానందం, నర కంఠీరవం, తిథి రత్నావళి, తిథి చంద్రిక తదితరాలు అందుబాటులో ఉన్నాయి.

మానవుడు దైనందిన జీవితంలో ఎన్నో రకాల పనులు చేస్తూ ఉంటాడు. అవి ఎలాంటి ఆటంకాలు లేకుండా, సత్ఫలితాలు పొందడానికి, విజయవంతంగా పూర్తి కావడానికి ఉచిత సమయంలో, ప్రారంభించడం అవసరం. కాల ప్రవాహంలో ఎలాంటి సమయం, సదరు వ్యక్తికి అనుకూల లేదా వ్యతిరేక ఫలితాలను ఇస్తుందో, తెలుసు కోడానికి పంచాంగం ఉప యుక్తమవుతుంది. ప్రధానంగా భారత దేశంలో, ప్రతి శుభ, అశుభ కార్యక్రమానికి పంచాంగం ద్వారా ముహూర్తాన్ని లెక్కించి, దానిని ఆచరించడం అనాదిగా వస్తున్న ఆచరణ. పంచాంగాన్ని విశ్వసించే మానవుడు, జన్మించింది మొదలు మరణించే వరకు, ప్రతి కార్యక్రమంలో పంచాంగాన్ని అనుసరిస్తున్నాడు. ఒకనాడు యజ్ఞ, యాగాది క్రతువులకు, సాంప్రదాయ సత్కర్మలకు ముహూర్తాలు నిర్ణయిం ప బడగా, నేడు బారసాల, కేశఖండనం, వివాహం, నామకరణం,గృహాది నిర్మాణ ప్రారంభాలు, ప్రవేశాలు, వ్రతాలు, పూజలు, ఒక్కటేమిటి అన్నింటికీ, హైందవ జీవన విధానంలో పంచాంగానికి విడదీయలేని, సంబంధం అనుబంధం ఉంది.

# బాబాయ్‌ని చంపిన అబ్బాయిలకు జైలు ఖాయం

వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులను కాపాడేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన బృందం చేస్తున్న ప్రయత్నాలను చూసి రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "బాబాయ్‌ని అత్యంత పాశవికంగా చంపేసిన అబ్బాయిలకు త్వరలోనే జైలు శిక్ష పడుతుంది" అని ఆమె జోస్యం చెప్పారు. ఇవాళ మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్ మొత్తం తాడేపల్లి ప్యాలెస్ రాసిన స్క్రిప్ట్ ప్రకారమే సాగిందని అనురాధ విమర్శించారు. "కడప ఎంపీ సీటు కోసమే వివేకా హత్య జరిగిందని జగన్ సొంత చెల్లెలు వైఎస్ షర్మిల సీబీఐకి వాంగ్మూలం ఇచ్చారు. దీనిపై జగన్ గానీ, అవినాశ్ గానీ ఎందుకు నోరు మెదపడం లేదు? న్యాయం కోసం పోరాడుతున్న సునీతమ్మపై కుట్రలు చేయడం సిగ్గుచేటు" అని మండిపడ్డారు.హత్య జరిగిన రోజు చోటుచేసుకున్న పరిణామాలను అనురాధ గుర్తుచేశారు. "ఆ రోజు సాక్షి ఛానల్‌లో రెండు గంటలకోసారి వార్త మార్చారు. గుండెపోటుతో మొదలుపెట్టి, చివరకు హత్య అని తేల్చారు. ఇదంతా జగన్ డైరెక్షన్‌లోనే జరిగింది. తెల్లవారుజామున 5 గంటలకే హత్య విషయం జగన్‌కు తెలిసినా, ఆయన నింపాదిగా 8 గంటల పాటు కారులో ప్రయాణించారు. ఆ ప్రయాణ సమయంలోనే 'రక్తం తుడిచేయండి, కుట్లు వేయండి' అని ఫోన్‌లో ఆదేశాలు ఇచ్చింది నిజం కాదా?" అని ఆమె నిలదీశారు. ప్రతిపక్ష నేతగా సీబీఐ విచారణ కోరిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక వద్దనడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు. సీబీఐ అరెస్టు నుంచి తప్పించుకోవడానికి అవినాశ్ రెడ్డి కర్నూలు ఆసుపత్రిలో దాక్కోవడాన్ని

రాష్ట్ర ప్రజలు చూశారని అనురాధ పేర్కొన్నారు. కేసును నీరుగార్చేందుకు స్వయంగా జగనే, చనిపోయిన వివేకానంద రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం అత్యంత దారుణమని అన్నారు. "అవినాశ్ రెడ్డి చెప్పినట్టు ఇది 'మర్డర్ ఫర్ గెయిన్' కాదు, ఇది 'మర్డర్ ఫర్ వైసీపీ

పొలిటికల్ గెయిన్'. వైసీపీ రాజకీయ లబ్ధి కోసమే ఈ హత్య జరిగింది" అని ఆమె విమర్శించారు. ఎన్ని కుట్రలు పన్నినా సునీతకు న్యాయం జరిగి తీరుతుందని, హత్య వెనుక సూత్రధారులు, సాక్ష్యాలు తారుమారు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదని అనురాధ హెచ్చరించారు.

## పోలవరం నిర్వాసితుల త్యాగం మరువలేనిది..
# వారిని గుండెల్లో పెట్టుకుంటాం

- మొదటి పేజి తరువాయి

పోలవరం నిర్వాసితులతో సమావేశమైన సీఎం, భూసేకరణ, పునరావాస ప్యాకేజీ కింద మూడో విడతగా రూ.226.61 కోట్ల చెక్కును వారికి అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ మొత్తాన్ని నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన డయాఫ్రాం వాల్ పనులు వారం రోజుల్లో పూర్తి కానున్నాయని ఆయన ప్రకటించారు.

**21 నెలల్లో రూ.1943 కోట్ల పరిహారం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వాసితులకు అండగా నిలుస్తోందని, గత 21 నెలల్లో మూడు విడతల్లో పరిహారం అందించామని సీఎం వివరించారు. 2025 జనవరిలో సంక్రాంతి కానుకగా తొలి విడత రూ.800 కోట్లు, గత ఏడాది దీపావళికి రెండో విడతగా రూ.916 కోట్లు, తాజాగా ఉగాది సందర్భంగా మూడో విడతగా రూ.226.6 కోట్లు జమ చేశామని తెలిపారు. ఈ 21 నెలల కాలంలో మొత్తంగా 26,149 మంది నిర్వాసితులకు రూ.1943 కోట్లు చెల్లించినట్లు స్పష్టం చేశారు. నిర్వాసితుల సంక్షేమం కోసమే రంపచోడవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

**గత పాలకుల వల్లే ప్రాజెక్టు ఆలస్యం**

గత పాలకుల నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాల వల్లే డయాఫ్రాం వాల్ తీవ్రంగా దెబ్బతిన్నదని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు నిపుణులతో అధ్యయనం చేయించి, సుమారు రూ.1000 కోట్లతో కొత్త డయాఫ్రాం వాల్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ చేతగానితనం వల్లే పోలవరం ప్రాజెక్టు 6-7 ఏళ్లు ఆలస్యమైందని, కాంట్రాక్టర్లను మార్చకుండా ఉంటే ఇప్పటికే పూర్తయ్యేదని విమర్శించారు. వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నాటి పాలకులు పట్టించుకోలేదని, ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదన్న అహంకారంతో వ్యవహరించారని మండిపడ్డారు.

**నిర్మాణ పనులు, పునరావాసం వేగవంతం**

వచ్చే ఏడాది ఉగాది తర్వాత రెండు నెలల్లోనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, రాష్ట్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం తనకు దక్కిందని, పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని అన్నారు. ప్రాజెక్టులో భాగంగా 75 పునరావాస కాలనీలు నిర్మిస్తుండగా, ఇప్పటికే 26 పూర్తి అయ్యాయని, మిగిలినవి నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. 2027 ఏప్రిల్ నాటికి నిర్వాసితులందరికీ పక్కా ఇళ్లతో పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణం కోసం రూ.3.5 లక్షలు, ఇంటి జాగా కోసం ఇచ్చే పరిహారాన్ని రూ.2 లక్షలకు పెంచామని తెలిపారు. నిర్వాసిత యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తామని కూడా సీఎం హామీ ఇచ్చారు.

ప్రభుత్వం అందిస్తున్న పరిహారంతో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుతున్నాయని నిర్వాసితులు ముఖ్యమంత్రికి వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే తమకు న్యాయం జరిగిందని, తమ ఖాతాల్లోకి డబ్బులు వస్తున్నాయని చెబుతూ పలువురు మహిళలు భావోద్వేగానికి గురయ్యారు. చంద్రబాబే కలకాలం సీఎంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, ఆర్ అండ్ ఆర్ అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఎదురుపడిన సీఎం రేవంత్ రెడ్డి, వైసీపీ నాయకురాలు రోజా

- మొదటి పేజి తరువాయి

ఉన్న విషయం తెలిసిందే. అదే సమయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసేందుకు రోజా పార్లమెంటు భవనానికి వచ్చారు. ఈ సందర్భంగా ఇరువురు తారసపడ్డారు.రోజాను పలకరించిన రేవంత్ రెడ్డి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రేవంత్ రెడ్డితో వెంట ఉన్న నాయకులు ఏదో ప్రశ్నించగా, తాను పని మీద వచ్చానని ఆమె సమాధానం చెప్పారు. ఆ తర్వాత రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని రోజా పలకరించారు.

# 71 ఎకరాల వక్ఫ్ భూమిపై నారా లోకేశ్ కన్ను పడింది

- మొదటి పేజి తరువాయి

వేతనం ఇస్తామని జగన్ హామీ ఇచ్చారని... చెప్పినట్టుగానే అధికారంలోకి రాగానే ఇచ్చారని తెలిపారు. 50 ఏళ్లు దాటిన ముస్లింలకు పెన్షన్ ఇస్తానన్న చంద్రబాబు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈద్గాలు, ఖబరిస్థాన్ లకు భూములు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.

చినకాకాని వద్ద ఉన్న 71 ఎకరాల వక్ఫ్ భూమిపై మంత్రి నారా లోకేశ్ కన్ను పడిందని, పరిశ్రమల పేరుతో ఆ భూములను లాక్కునేందుకు జీవో ఇచ్చారని ఆరోపించారు. రాజధానిలో వేల ఎకరాలు ఉండగా వక్ఫ్ భూములే ఎందుకు కావాలని ప్రశ్నించారు. 1870 మంది హజ్ యాత్రకు వెళ్తే కేవలం 72 మందికే చంద్రబాబు ఆర్థిక సాయం చేశారని... ఈ ఏడాది వెళ్తున్న 2005 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున సాయం చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణం ఇప్పటికీ కాగితాలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ముస్లింల విషయంలో చంద్రబాబు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారని విమర్శించారు.

## విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలపై
# అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన

- మొదటి పేజి తరువాయి

జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకాలు పూర్తయినట్లు వెల్లడించారు. జోన్ ప్రధాన కార్యాలయం భవనం పునాది పనులు పూర్తయినట్లు తెలిపారు. అలాగే, ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు రైల్వే లైన్‌కు రూ.2,047 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని అన్నారు.

## సౌదీ, ఖతార్, యూఏఈలోని చమురు, గ్యాస్ కేంద్రాలపై కొన్నిగంటల్లో దాడులు చేస్తాం

- మొదటి పేజి తరువాయి

పొరుగున ఉన్న దేశాల్లోని చమురు, గ్యాస్ కేంద్రాలపై మరికొన్ని గంటల్లో దాడులు చేయనున్నట్లు తెలిపింది. ఇరాన్‌లోని అతిపెద్ద గ్యాస్ ఫీల్డ్ అయిన సౌత్ ఫార్స్ మౌలిక సదుపాయాలపై దాడి జరిగింది. దీనికి ఇజ్రాయెల్, అమెరికా కారణమని ఇరాన్ ఆరోపించింది. అలాగే ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల్లో ఇరాన్ నిఘా వ్యవహారాల మంత్రి ఇస్మాయిల్, సీనియర్ భద్రతా అధికారి అలీ లారిజానీ, బసీజ్ ఫోర్స్ అధిపతి జనరల్ గులాం రెజా సొల్మనీ మృతి చెందారు. తమ దేశానికి చెందిన కీలక నాయకులు మృతి చెందడంతో ఇరాన్ తీవ్ర హెచ్చరికలు చేస్తోంది.

# లాకప్‌లో నన్ను శారీరకంగా, మానసికంగా హింసకు గురి చేశారు

- మొదటి పేజి తరువాయి

ఉన్నప్పటికీ, రాజకీయ ఒత్తిళ్లతో తనను 18 రోజుల పాటు సెంట్రల్ జైల్లో ఉంచేలా పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారని మండిపడ్డారు. ఇది సుప్రీంకోర్టు గత తీర్పులకు పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేశ్ చెబితేనే తనను కోర్టులో ప్రవేశ పెట్టారని మండిపడ్డారు.

తనను లాకప్‌లో ఉంచిన సమయంలో పోలీసులు శారీరక, మానసిక హింసకు గురిచేశారని, దీనిపై న్యాయపోరాటం చేస్తానని అంబటి అన్నారు. తన నివాసం, వాహనాల మీద ఏడు గంటల పాటు దాడి జరుగుతుంటే పోలీసులు అడ్డుకోకుండా ప్రేక్షక పాత్ర వహించారని, కానీ దాడి చేసిన వారికి మాత్రం వెంటనే స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారని ధ్వజమెత్తారు.

రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది కేవలం పవన్ కల్యాణ్ కి మాత్రమే పరిమితమైందని... సామాన్య ప్రజలకు, ప్రతిపక్షాలకు ఇది 'ఆటవిక పాలన'గా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, పోలీసు వ్యవస్థను మేనేజ్ చేస్తే ఏమైనా చేయొచ్చనే అరాచక వాతావరణం నెలకొందని అంబటి దుయ్యబట్టారు. న్యాయవ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, ఎంతదూరమైనా వెళ్లి పోరాడతానని స్పష్టం చేశారు.

## అతడు బలహీనుడు, వెళ్లిపోవడం మంచిదే!..
# కౌంటర్ టెర్రరిజం చీఫ్ రాజీనామాపై ట్రంప్ వ్యాఖ్యలు

### జో కెంట్ రాజీనామాపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
### భద్రతా వ్యవహారాల్లో కెంట్ విఫలమయ్యారని ఆరోపణ
### ఇరాన్ విధానాలపై అమెరికా ప్రభుత్వంలో తీవ్ర విభేదాలు

'అతడొక బలహీనుడు, యుద్ధ వ్యూహాల విషయంలో పనికిరాడు! అలాంటి వ్యక్తి వైదొలగడం దేశానికి మంచిదే!" అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. తన ప్రభుత్వంలో అత్యంత కీలకమైన కౌంటర్ టెర్రరిజం చీఫ్ జో కెంట్ రాజీనామాపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ తీవ్ర వ్యాఖ్యలతో అమెరికా ప్రభుత్వంలో ఇరాన్ విధానాలపై నెలకొన్న అంతర్గత పోరు ఒక్కసారిగా బట్టబయలైంది.పశ్చిమాసియాలో ఇరాన్‌తో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ట్రంప్ సర్కార్ అనుసరిస్తున్న దూకుడు విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ జో కెంట్ తన పదవికి రాజీనామా సమర్పించారు. ఇరాన్‌పై దాడులు, ఆ దాడుల్లో అమాయక పౌరుల మరణాలు, ప్రాంతీయ అస్థిరత వంటి అంశాలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు వైట్‌హౌస్ వర్గాల కథనం. వ్యూహాత్మక విభేదాలు తారస్థాయికి చేరడంతోనే ఆయన ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.



**ట్రంప్ నిప్పులు..**

ఒక కీలక అధికారి రాజీనామాపై సంయమనం పాటించాల్సింది పోయి, ట్రంప్ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. "జో కెంట్ రాజీనామాను నేను స్వాగతిస్తున్నాను. దేశ భద్రత విషయంలో మెతక వైఖరి అవలంబించే వారికి నా ప్రభుత్వంలో స్థానం లేదు. కఠిన నిర్ణయాలు తీసుకునే ధైర్యశాలురే నాకు కావాలి. కెంట్ వంటి వారు ఇక్కడ సరిపోరు. అతడు వెళ్లిపోవడం చాలా మంచిదైంది" అని ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. సొంత అధికారిపై అధ్యక్షుడే ఈ స్థాయిలో విమర్శలు చేయడం అమెరికా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

**బయటపడ్డ భిన్నాభిప్రాయాలు..**

ఈ రాజీనామా, ఆ తర్వాత ట్రంప్ వ్యాఖ్యలతో ఇరాన్ విషయంలో వైట్‌హౌస్‌కు, భద్రతా, నిఘా వర్గాలకు మధ్య తీవ్రమైన అగాధం ఏర్పడినట్లు స్పష్టమవుతోంది. క్షేత్రస్థాయి వాస్తవాలను, భవిష్యత్ పర్యవసానాలను భద్రతా అధికారులు వివరిస్తుంటే, రాజకీయ ప్రయోజనాల కోసం దూకుడుగా ముందుకు వెళ్లాలని ట్రంప్ యంత్రాంగం భావిస్తోందనడానికి ఈ ఘటనే నిదర్శనం. అయితే, తన దూకుడు తగ్గించే ప్రసక్తే లేదని, ఇరాన్‌కు తగిన గుణపాఠం చెప్పి తీరుతామని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఈ పరిణామం అమెరికా అంతర్గత రాజకీయాల్లోనే కాకుండా, మధ్యప్రాచ్య భౌగోళిక రాజకీయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురుతో భారత్ చేరుకున్న 'జగ్ లాడ్కీ'

- మొదటి పేజి తరువాయి


పొడవు 274.19 మీటర్లు, వెడల్పు 50.04 మీటర్లుగా ఉంది.ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ఆందోళనలు కొనసాగుతున్నాయి. అయితే మనవద్ద ఇంధన నిల్వలు ఉన్నాయని, ఆందోళన అవసరం లేదని ప్రభుత్వం చెబుతోంది.మార్చి 14న ఫుజైరాలోని ఆయిల్ టెర్మినల్‌పై ఇరాన్ దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. 'జగ్ లాడ్కీ' అదే సమయంలో అక్కడ ఇంధనం నింపుకుంటోంది. ఇంధనం నింపుకున్న అనంతరం ఈ నౌక అక్కడి నుంచి బయలుదేరి సురక్షితంగా భారత్ చేరుకుంది. ముర్బన్ క్రూడ్‌తో నిండిన ఈ నౌక మూడు రోజుల ప్రయాణం అనంతరం గుజరాత్ తీరానికి చేరుకుంది.

ఇప్పటికే శివాలిక్, నందాదేవి నౌకలు హర్మూజ్ జలసంధిని గుండా ప్రయాణించి సురక్షితంగా భారత్ చేరుకున్నాయి. ఈ నౌకలు ఎల్పీజీ గ్యాస్‌ను తీసుకువచ్చాయి. సముద్రమార్గంలో జరిగే చమురు రవాణాలో ఐదవ వంతు హర్మూజ్ జలసంధి ద్వారా ఉంటుంది.

## ఉగాది శుభాకాంక్షలతో వనితను కలిసిన వైఎస్సార్‌సీపీ నూతన కమిటీ

**ద్వారకాతిరుమల, పెన్ పవర్, మార్చి 18:** ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా నాయకులు గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ హోంశాఖ మంత్రి తానేటి వనితను మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

శానం భానుప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కస్సే గంగరాజు, సీనియర్ నాయకుడు రాచగర్ల కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ దుర్గారావు, మాదిగ సెల్ అధ్యక్షుడు బుల్లా నాగరాజు, బోడ సాల్మన్, బోడ గంగరాజు, తనిగడప గోతియ్య, రైతు అధ్యక్షుడు చావల నారయ్య, బీసీ సెల్ నాయకుడు పున్నపు కృష్ణ, రెడ్డి చిన్ని, ఉండ్రాజవరపు మోహన్ కుమార్, గంజి నాగార్జున, అందుగుల రమేష్, బోడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.




## నిర్వాసితులకు ఉగాది కానుకగా 250 కోట్లు విడుదల





- పునరావాస కేంద్రాలలో మౌలిక సదుపాయాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తా
- నిర్వాసితుల త్యాగాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తించాలన్న చంద్రబాబు
- వరదల నుండి ఉగాది పర్వదినంతో విముక్తి అన్న నిర్వాసితులు

**కూనవరం,పెన్ పవర్,మార్చి 18.** ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉండడం కోసం,పోలవరం ప్రాజెక్టు కు సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులతో మంగళగిరి సీఎం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు.ఉగాది పర్వదిన సందర్భంగా నిర్వాసితులకు 250 కోట్లు ఆర్ అండ్ ఆర్ నిధులను నిర్వాసితుల సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. నిర్వాసితులను ప్రత్యక్షంగా కలుసుకున్న ఆయన వారి సమస్యలను,సూచనలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. గోదావరి వరదల సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను వివరిస్తూ ఎదురైన కష్టాలను నిర్వాసితులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ త్యాగం ఫలితమే ప్రాజెక్టు పూర్తి అవుతుందని మీ త్యాగం రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని నిర్వాసితులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు.గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ నిర్వాసితుల పునరావాసం మరియు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పునరావాస కాలనీలలో విద్య,వైద్యం,ఇన్ఫ్రాస్ట్రక్చర్,మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. చివరిగా నిర్వాసితులు మాట్లాడుతూ వరదల నుండి ఉగాది పర్వదినంతో విముక్తి పొందుతున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం తమకు ఎంతో భరోసా కల్పించిందని, పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తి అవ్వాలని మా సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉగాది పర్వదినానికి ముందు ప్రకటించిన ఆర్థిక సహాయం, నిర్వాసితుల జీవితాల్లో ఒక కొత్త ఆశను నింపడమే కాకుండా,ప్రభుత్వంనికి ప్రజల పై ఉన్న నిబద్ధతను తెలియజేసిందని అన్నారు.ముఖ్యమంత్రి ని కూనవరం మండల ప్రెసిడెంట్ ఎడవల్లి భాస్కరరావు నిర్వాసితుల తరఫున దుస్సాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, పోలవరం ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు,బారగం శ్రీనివాస్, కూనవరం టిడిపి మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్, ఉపాధ్యక్షులు చెలికాని ఉమ, మడకం చిన్ని,హెచ్ రవి, రవిచంద్ర ప్రసాద్,సోడే ముత్తయ్య,కారం దారయ్య,వి ఆర్ పురం టిడిపి మండల అధ్యక్షుడు బొర్రా నరేష్,ప్రజా ప్రతినిధులు,అధికారులు నిర్వాసితులు పాల్గొన్నారు.

## డ్రోన్ నిఘాతో కోడిపందాలపై పోలీసుల దాడి






- నాలుగు పుంజులు, రూ.3,200 నగదు స్వాధీనం
- కేసు నమోదు

**గంగవరం, పెన్ పవర్, మార్చి 18:** పోలవరం జిల్లా గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు డ్రోన్ కెమెరా సహాయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దాడి నిర్వహించారు. ఈ ఘటనలో నాలుగు పుంజులు మరియు రూ.3,200 నగదును పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. బుధవారం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో అడ్డతీగల సీఐ బి. నరసింహమూర్తి, గంగవరం ఎస్సై వెంకయ్య ఆధ్వర్యంలో గంగవరం మండలం కుసుమరాయి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో కోడిపందాలు జరుగుతున్నట్లు సమాచారం అందింది.దీనితో డ్రోన్ కెమెరా ద్వారా ముందుగా నిఘా ఉంచి, అనంతరం పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో నాలుగు కోడిపుంజులు మరియు రూ.3,200 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకయ్య తెలిపారు.అక్రమంగా కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముస్లిం సోదరులకు గోకవరం ఎంపీపీ ఇఫ్తార్ విందు.



ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తోట నరసింహం

**గోకవరం పెన్ పవర్ మార్చి 18:--** మండల కేంద్రమైన గోకవరం పాత బస్టాండ్ వద్ద ఉన్న జుమ్మి మసీదు నందు ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గోకవరం మండల పరిషత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, ఉభయగోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీలు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరస్యానికి చిహ్నమైన రంజాన్ పండుగ జీవితాల్లో వెలుగులు నింపాలని, నియోజకవర్గ గోకవరం మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయజనతా పార్టీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**వి.ఆర్.పురం పెన్.పవర్.మార్చి.18:** ఈనెల22వ.తేదీన విజయవాడలోభారతీయజనతా పార్టీ ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి,అతుకూరి మొల్ల సాంస్కృతిక వైభవం అనే కార్యక్రమాన్ని నిర్వహించ బడును.జరగబోవుకార్యక్రమాన్ని బిజెపి ఓబిసి నాయ కులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని,బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఐ.వి. వి.ప్రసాద్,కోరారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ విడుదల చేశారు.కుమ్మరి వృత్తి మన సంస్కృతి, జీవన విధానానికి,ప్రతీక సంప్రదాయం నుంచి వెలుగొందిన మహాకవయిత్రి అతుకూరి మొల్లమాంబ మొల్ల రామాయణం ద్వారా తెలుగు సాహిత్యానికి విశేష సేవలు అందించారు.శాలివాహన చక్రవర్తి ధైర్యసాహసాలకు ప్రతీకగా అలాగే శాలివాహన శకంతో చరిత్రలో నిలిచారు.మార్చి 22న శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని బిజెపి ఓబిసి మోర్చా నిర్వహిస్తోందని, విజయవాడలోని వెన్యూ కన్వెన్షన్ హాల్ గ్రౌండ్ వద్ద 22వ. తారీఖున,ఉదయం 8 గంటల నుండి టెర్రకోట,కుమ్మరి ఉత్పత్తుల ప్రదర్శనలు,సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని,బిజెపి ఓబిసి మోర్చాజిల్లాఅధ్యక్షులు ఐ.వి. వి.ప్రసాద్,ఒక ప్రకటనలోతెలిపారు.ఎ.ఎస్.ఆర్.జిల్లాలోని బి.జె.పి.ఓబిసి,జిల్లా ఉపాధ్యక్షులు మంగరౌతు,వీరబాబు, పెమ్మెశ్రీను,భజన వెంకటేశ్వర్లు,మద్దాల దుర్గాప్రసాద్,అడపా సతీష్,బుద్ధ శ్రీనాద్,సింహాద్రి,రామకృష్ణ,ధనుంజయ, బొడ్డేటి సత్యనారాయణ,మురళీ,కారులక్ష్మి,బి.జె.పి. ఓబిసి,నాయకులు కూడా పాల్గొంటారు.ఎ.ఎస్.ఆర్. జిల్లాలోని బి.జె.పి.ఓబిసి,నాయకులు అభిమానులు అందరూకలసి కట్టుగా ఉండి జరగబోవు కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని,జిల్లాలోని బి.జె.పి.ఓబిసి నాయ కులు పిలుపునిచ్చారు.

## కండక్టర్ అవతారమెత్తిన ఎమ్మెల్యే బత్తుల ..






**దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..**

**ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ 11.16 లక్షల మందికి కూటమి ప్రభుత్వం ఉగాది కానుక**





**కోరుకొండ, పెన్ పవర్, మర్చి 18:** కోరుకొండ బస్టాండ్ వద్ద దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. బుధవారం ఉదయం స్వయంగా వికలాంగులకు తానే కండక్టర్ అవతారం ఎత్తి టికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దివ్యాంగులు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించి వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు ప్రభుత్వం పెన్షన్‌ను 6000 రూపాయలకు పెంచడంతో పాటు ఇప్పుడు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. దివ్యాంగులతో పాటు ప్రయాణించే సహాయకులకు టికెట్ ధరలో 50% సబ్సిడీ ఇస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి, వారు పనుల నిమిత్తం లేదా ఆసుపత్రులకు వెళ్లేందుకు రవాణా భారం కాకూడదనే ఉద్దేశంతో మహిళలకు కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, దివ్యాంగుల మరియు బలహీన వర్గాల బాధ్యతను భుజానికెత్తుకుని ఈ పథకాలను అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. దివ్యాంగులు మరియు యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి యం ఎస్ యం ఈ పార్కుల ద్వారా సబ్సిడీలు మరియు లోన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వయంగా దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, వారిని గాదరాడలోని తన నివాసానికి తీసుకెళ్లి విందు ఏర్పాటు చేసి వారితో పాటు కలిసి సహపంక్తి భోజనం చేస్తూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భోజనాలు అనంతరం వారిని దగ్గరుండి బస్సు ఎక్కించి వారి గ్రామాలకు పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఆర్డీఓ, ఎంఆర్ఓ,ఎంపీడీఓ మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగని బస్సు.. ప్రయాణికులపై డ్రైవర్ 'కస్సుబుస్సు'!





## రాజమహేంద్రవరం డిపో డ్రైవర్ బరితెగింపు

## నిలదీసిన మహిళలు

**సీతానగరం, పెన్ పవర్, మార్చి 18:** ప్రజా రవాణా వ్యవస్థలో 'ప్రయాణికుడే దేవుడు' అన్న నినాదం ఆర్టీసీలో నీటిమూటగా మారుతోంది. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాల్సిన డ్రైవర్లు, యజమానుల కంటే ఎక్కువగా వ్యవహరిస్తూ సామాన్యుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని బుధవారం చోటుచేసుకున్న సంఘటన ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తోంది.

**అసలేం జరిగిందంటే?**

రాజమహేంద్రవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సీతానగరం బస్టాండ్ మీదుగా పురుషోత్తపట్నం వైపు వెళుతోంది. ఈ క్రమంలో బస్టాండ్ వద్ద వేచి ఉన్న పలువురు మహిళా ప్రయాణికులు బస్సును ఆపాలని ఎంతగా ప్రాధేయపడినా, చేతులు ఊపి సైగ చేసినా డ్రైవర్ ఏమాత్రం పట్టించుకోకుండా బస్సును ముందుకు పోనిచ్చాడు. బస్సు ఆగకపోవడంతో విస్మయానికి గురైన ప్రయాణికులు, ఎలాగోలా బస్సును వెంబడించి మూడుబొమ్మల సెంటర్ సమీపంలో అడ్డుకున్నారు. "బస్టాండ్‌లో ప్రయాణికులు ఉన్నా ఎందుకు ఆపలేదు?" అని మహిళలు డ్రైవర్‌ను నిలదీయగా, సదరు డ్రైవర్ తన తప్పును ఒప్పుకోకపోగా ప్రయాణికులపైనే తిరగబడ్డాడు. కస్సుబుస్సులాడుతూ దురుసుగా సమాధానమిస్తూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. డ్రైవర్ వ్యవహరించిన తీరు చూసి స్థానికులు సైతం ముక్కున వేలేసుకున్నారు.

**ప్రశ్నార్థకంగా ప్రయాణికుల భద్రత**

ప్రభుత్వం రాయితీలు ఇస్తూ మహిళలను బస్సు ఎక్కమని ప్రోత్సహిస్తుంటే, క్రిందిస్థాయి సిబ్బంది మాత్రం బస్సులు ఆపకుండా వేధింపులకు గురిచేయడం ఏంటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బస్సులు ఆపకపోవడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజమహేంద్రవరం డిపో అధికారులు ఈ ఘటనపై స్పందించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





- దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభం
- రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 18:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్ బుజ్జి రెడ్డి పిలుపునిచ్చారు .పోలవరం జిల్లాలో దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి పథకం' కింద ఉచిత బస్సు సౌకర్యాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జిరెడ్డి బుధవారం రంపచోడవరంలో లాంఛనంగా ప్రారంభించారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన జెండా ఊపి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమం దృష్ట్యా ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు.

40 శాతం పైబడిన దివ్యాంగులకు ఉచిత ప్రయాణం, సహాయకులకు 50 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, లేనివారు వెంటనే పొందాలని సూచించారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత మాట్లాడుతూ, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో బస్సుల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. దివ్యాంగుల ప్రయాణ సౌలభ్యం, సామాజిక భద్రత పెంపే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏపీవో జనరల్ డి.ఎన్.వి. రమణ మాట్లాడుతూ, ఈ పథకం దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. గ్రామ సచివాలయాల్లో సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గోకవరం డిపో మేనేజర్ సురోచిత మార్గరేటి మాట్లాడుతూ గోకవరం డిపోలో బస్సు పాస్‌లు జారీ చేస్తున్నామని తెలిపారు. సదరం సర్టిఫికెట్, ఫోటో సమర్పిస్తే పాస్ ఇస్తామని, మూడు సంవత్సరాలపాటు చెల్లుబాటు ఉంటుందని చెప్పారు. మొబైల్ యాప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ పి. బాలాజీ, ఐటీడీఏ అధికారులు, ప్రజాప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# చింతూరు ఐటీడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ




**చింతూరు, పన్ పవర్ మార్చి 18:** ఐ టి డి ఏ చింతూరులో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సహాయ ప్రాజెక్టు అధికారి (టిడబ్ల్యూ) చి. రామతులసి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 20 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. అందిన వినతులను ఆన్లైన్ ద్వారా సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం, మార్చి 23 నుండి 31 వరకు శ్రీరామగిరిలో జరగనున్న శ్రీ రామ నవమి ఉత్సవాల సందర్భంగా బ్యానర్‌ను అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల ఎంపీడీవోలు, తహశీల్దారులు మరియు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# మారనున్న అంగన్‌డాడీల మెనూ



| | | | | |
|---|---|---|---|---|
| సోమవారం | అన్నం | దోసకాయ పప్పు | ఉడికించిన కోడి గుడ్డు -1 (ఉదయం అల్పాహారంగా) | పాలు 100 మి.లీ. |
| మంగళవారం | పులిహోర | టొమాటో పప్పు | ఉడికించిన కోడి గుడ్డు -1 (ఉదయం అల్పాహారంగా) | పాలు 100 మి.లీ. |
| బుధవారం | అన్నం | ఆకుకూర పప్పు | ఉడికించిన కోడి గుడ్డు -1 (ఉదయం అల్పాహారంగా) | పాలు 100 మి.లీ. |
| గురువారం | అన్నం | ఆకుకూర కూర | కూరగాయలతో సాంబారు ఉడికించిన కోడి గుడ్డు -1 (ఉదయం అల్పాహారంగా) | పాలు 100 మి.లీ. |
| శుక్రవారం | అన్నం | బీరకాయ లేదా సొరకాయ పప్పు | మునగాకు లేదా పాలకూరతో కూర ఉడికించిన కోడి గుడ్డు -1 (ఉదయం అల్పాహారంగా) | పాలు 100 మి.లీ. |
| శనివారం | వెజిటబుల్ రైస్ | ఆకుకూర కూర | కూరగాయలతో సాంబారు ఉడికించిన కోడి గుడ్డు -1 (ఉదయం అల్పాహారంగా) | పాలు 100 మి.లీ. |

**గర్భవతులు & బాలింతలకు ప్రతినెలా ఇంటికి ఇచ్చే పౌష్టికాహారం**

- బియ్యం - 3కేజీ
- పప్పు - 1 కేజీ
- ఆయిల్ - 500 యం.ఎల్.
- పాలు - 5లీ
- కోడిగ్రుడ్లు- 25
- రాగిపిండి - 2 కేజీ
- బెల్లం - 250 గ్రా
- వేరుశనగ చిక్కి - 250 గ్రా
- ఎండు కర్జూరం - 250 గ్రా
- అటుకులు - 1 కేజీ

**6-36 నెలల పిల్లలకు ప్రతి నెలా ఇంటికి ఇచ్చే పౌష్టికాహారం**

- బాలామృతం 2.5 కేజీలు
- కోడి గ్రుడ్లు 25 గ్రుడ్లు
- పాలు 2.5 లీటర్లు

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ - ఏలూరు జిల్లా.
ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్, పెదపాడు.

**ఏలూరు ఆగష్టు 18 పెన్‌పవర్** :అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఇచ్చే పోషకాహారంలో మార్పులు జరిగాయి. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. బాలామృతం తో పాటు పూర్వ ప్రాథమిక విద్య చిన్నారులకు మధ్యాహ్నం ఇచ్చే మెనూలోనూ మార్పు చేసింది. ఇక నుంచి బాలామృతం రెండు కరాలుగా ఉండనుంది. వేర్వేరుగా జూనియర్,సీనియర్ బాలామృతంగా ఆందజేయనున్నారు. ఎవరికి ఏం ఇస్తారంటే : 7 నుంచి 12 నెలలు మధ్య పిల్లలకు జూనియర్ బాలామృతం కింద కాల్చిన గోధుమలు,వేరుశెనగ ,ఆయల్,కందిపప్పుతో కూడిన పిండిని నెలకు 1.5 కిలోల ప్రకారం ఇస్తారు. 1-3 ఏళ్ల లోపు చిన్నారులకు సీనియర్ బాలామృతం కింద కాల్చిన గోధుమలు,వేరుశెనగ పిండి,2.5 కిలోలు ఆయల్, చిక్కీ,ఇవ్వనునారు. 7 నెలల నుంచి3 ఏళ్లలోపు వారికి ఇంటికే ప్యాకెట్లు పంపిణీ చేస్తారు. అంగన్ వాడీ కేంద్రాల్లో 3-6 ఏళ్లలోపు పిల్లలకు మధ్యాహ్న సమయంలో ఇచ్చే పులిహొరకు ఇక నుంచి స్వస్తి పలుకనున్నారు. దీనికి బదులుగా వారంలో రెండు సార్లు ఎగ్ ఫ్రైడ్ రైస్ ఇస్తారు. ఈ మెనూను అమలు చేసిన రోజుల్లోనే సాయంత్రం ఉడికించిన శనగలు స్నాక్స్ గా ఇస్తారు.

# నవోదయలో మెరిసిన చింతూరు విద్యార్థిని ప్రెషీలా



**చింతూరు పన్ పవర్ మర్చి 18 :** చింతూరు మండలంలోని శాంతి స్కూల్‌కు చెందిన విద్యార్థిని బొడ్డు ప్రెషీలా తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందింది. 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రతిష్టాత్మకమైన జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సీటును కైవసం చేసుకుంది. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ కఠినమైన పోటీ పరీక్షలో విజయం సాధించడం ద్వారా ప్రెషీలా తన ప్రతిభను చాటుకుంది. సాధారణ కుటుంబం నుండి వచ్చిన ఆమె కష్టపడి చదువుతూ, క్రమశిక్షణతో ముందుకు సాగి ఈ ఘనత సాధించడం విశేషం. ప్రెషీలా విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఆమె కఠోర శ్రమ, అంకితభావం, పట్టుదలే ఈ విజయానికి కారణమని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్థానికంగా కూడా ప్రెషీలా విజయంపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విజయంతో ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# అధిక ధరలకు మద్యం అమ్మకాలు

- విచ్చలవిడిగా బెల్ట్ షాపులు
- నిద్రావస్థలో సంబంధిత ఎక్సైజ్ శాఖ



**సీతానగరం, పెన్ పవర్, మార్చి 18:** మండలంలోని ఏకైక రెండు మద్యం దుకాణాల యాజమాన్యులు ఒకటి రఘుదేవపురం, మరొకటి మూడు బొమ్మలు సెంటర్ వద్ద ఉన్న మద్యం దుకాణదారులు అమ్మకాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. ఎంఆర్ పి ధరలకంటే ఎక్కువ వసూలు చేస్తున్న ఎవరు పట్టించుకోవట్లేదని మందుబాబులు గోల పెడుతున్నారు. మద్యం పాలసీపై నిర్దిష్టమైన నిబంధనలు ఉండాలని కూటమి ప్రభుత్వం పదేపదే హెచ్చరిస్తున్నా షాపు లైసెన్స్ దారులు గాని ఎక్సైజ్ అధికారులు గానీ ఆ నిబంధనలను అనుసరిస్తున్న దాఖలాలు లేవనిపిస్తుంది. ప్రస్తుతం పరిస్థితి చూస్తుంటే మద్యం రిటైల్ అమ్మకాలు కౌంటర్ లో ఒక క్వార్టర్ కు పది నుంచి 20 రూపాయలు ఎంఆర్ పి కన్నా ఎక్కువ అమ్ముతున్నారంటే. ఇక బెల్ట్ షాపులకు లైసెన్స్ షాపు నుంచి కేసులు కేసులు మద్యం సరఫరా చేయడంతో పాటు ఆ బెల్ట్ షాపులు 24 గంటలు అడ్డు అదుపు లేకుండా అమ్మకాలు సాగుతున్నాయి. ఇంత బహిరంగంగా వీధికో బెల్ట్ షాపు నడుస్తున్నా వీటిపై సంబంధిత శాఖ పర్యవేక్షణ గాని తనిఖీ గాని లేకపోవడమే ఎందుకు ఉదాహరణ సీతానగరం మండల కేంద్రమైన పలు గ్రామాల్లో సైతం బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్నా ఎక్సైజ్ శాఖ చూసి చూడనట్లు మొద్దు నిద్రలో ఉందని మండల ప్రజలు మహిళల నుండి సర్వత్రావిమర్శలు వెలువెత్తుతున్నాయి. మారుమూల గ్రామాల్లో అయితే బెల్టుకు కొదవ లేదు ఒక్కో బెల్టు షాపు విక్రయదారులు పబ్లిక్ గానే తమ షాపుల నుండి సంచుల్లో అట్టపెట్టెల్లో తీసుకెళు న్నాఎక్సైజ్ శాఖ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే వాదనలు ఉన్నాయి. ప్రభుత్వం ఆదేశాలు పక్కనపెట్టి విచ్చలవిడిగా గొలుసు కట్టు షాపులు నడుస్తున్నా సంబంధిత శాఖ అధికారులు వాటిని నియంత్రణ చేయడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ తీయండి అంటున్న ప్రభుత్వం హుకుంను బుట్ట దాఖలాలు చేస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. మరోపక్క మద్యం షాపుల్లో అధిక ధరల విక్రయాలు జరుగుతున్నాబార్ షాప్ స్థాయిలో సిట్టింగ్ అమ్మకాలు జరుగుతున్నా వాటిని నియంత్రంచడంలో ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఏదో తూతూ మంత్రంగా అమావాస్యకో పున్నానికో తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకుంటుందని మండలవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మండలంలోని విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన బెల్ట్ షాపులను కట్టడి చేయాలని సిట్టింగ్ అధిక ధరలను అదుపులు చేయాలని మండలం వాసులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# యూటిఎఫ్ చేయూతతో వరప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం



**గంగవరం ,పెన్ పవర్, మార్చి 18:** గంగవరం మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో సి ఆర్ ఎం టి (క్లస్టర్ రిజర్వు మొబైల్ టీచర్)గా పనిచేస్తూ అనారోగ్యంతో బాధపడుతూ రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం (మార్చి 17) మరణించిన డి. వరప్రసాద్ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) గంగవరం మండల శాఖ ఆర్థిక సహాయం అందజేసింది. వరప్రసాద్ కుటుంబాన్ని వారి స్వగ్రామం పి. నెల్లిపూడిలో యూటిఎఫ్ నాయకులు పరామర్శించి ఓదార్చారు. వైద్య ఖర్చుల కోసం యూటిఎఫ్ సభ్యుల సహకారంతో సేకరించిన రూ.54,000లను వారి భార్య, కుమారుడు, కుమార్తెకు అందజేశారు. ఈ సహాయాన్ని యూటిఎఫ్ సీనియర్ కార్యకర్త, టేకులవీధి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నాగేశ్వరావు, పోలవరం జిల్లా యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ, గంగవరం మండల అధ్యక్షుడు కె. బొజ్జిదొర, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రామకృష్ణా రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ సభ్యులు సిహెచ్ కృష్ణ, సిహెచ్ సూర్యనారాయణ రెడ్డి, డేవిడ్ జాన్సన్‌తో పాటు నెల్లిపూడి గ్రామ పెద్దలు డి. భానుప్రకాశ్, డి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


# గండి పోశమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి ఘన ఏర్పాట్లు



**గంగవరం /దేవీపట్నం, పెన్ పవర్ మార్చి 18 :** దేవీపట్నం మండలం గోందురు పరిధిలో వెలసిన మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఈ నెల 20వ తేదీ (శుక్రవారం)న ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ జాతర మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే శిరీష దేవి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతర రోజు ప్రత్యేక పూజలు, హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయని, భక్తులు క్రమశిక్షణతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ చైర్మన్ మలుగుల శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## ప్రజలను అసహనానికి గురిచేస్తున్న మండలాధికారి

* విస్మయానికి గురౌతున్న మండల సిబ్బంది




**ఏలూరు మార్చి 18 పెన్‌పవర్ :** ఆయన ఓ మండల పరివత్ అభివృద్ధి అధికారి.మండలంలో ఏ గ్రామ పంచాయితీ లేదా సచివాలయాలను తనిఖీ చేసిన దాఖలాలు లేవు.ఆయన కార్యాలయం సీటుకే పరిమితం అవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఎవరైనా గ్రామ పంచాయితీలకు సంబందించిన ప్రజలు కార్యాలయానికి వెళితే తనకు అధికారులతో వీడియో సమావేశం ఉందని, తరువాత కలవమని చెప్పడంతో సమస్యలను విన్నవించు కోవడానికి వచ్చిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదంతా ఎక్కడ అనుకుంటున్నారా, దెందులూరు నియోజక వర్గం లోని ఒక మండల పరిషత్ అభివృద్ధి అధికారి పనితీరు పై మండలంలో వివిధ గ్రామాల ప్రజల నుండి ఆరోపణలు వ్యక్తమౌతున్నాయి. ఇంతకీ ఆ అధికారి ఆగష్టు నెలలో రిటైర్ అవుబోతున్నారు.నియోజక వర్గ నేత ఆ మండలంలో ఏ గ్రామంలో సమావేశం నిర్వహించినా ఆయనపై అసహనం వ్యక్తం చేస్తున్నా ఆయన పనితీరులో మార్పు కనిపించడం లేదని కూటమి పార్టీల నాయకుల నుండి విమర్శలు వ్యక్తమౌతున్నాయి.తనకు గుర్తొచ్చినపుడు అడపా దడపా గ్రామాలను సందర్శించి రావడమే తప్పా గ్రామాల్లో అమలౌతున్న సంక్షేమ పథకాలు పై సమీక్షించిన జాడ లేదు అని ఆయా గ్రామాల పంచాయితీ అభివృద్ధి అధికారుల్లో చర్చనీయాంశంగా ఉంది.నియోజక వర్గం నేత మండలంలో ఏ సమావేశం నిర్వహించినా సమావేశంలో పనితీరు మార్చుకోవాలని హెచ్చరిస్తున్నా ఈయనలో మార్పు కానరావడం లేదని పలు గ్రామాల నేతలనుండి విమర్శలు వ్యక్తమౌతున్నాయి.మరో పక్క గ్రామపంచాయితీ అధికారులు ఒక సమస్య వ్యక్తం చేస్తే,ఆయన ఆ ఆవిషయంపై మాట్లాడకుండా మరో విషయం ప్రస్తావించడంతో పంచాయితీ,సచివాలయం సిబ్బంది విస్మయానికి గురవుతున్నామని వ్యాఖ్యానిస్తున్నారు. పనితీరు మార్చుకోని మండల పరిషత్ అధికారిని గాడిలో పెట్టాలని మండల నేతల నుండి అభిప్రాయం వ్యక్తం అవుతోంది.మరో పక్క యిటీవల మండలం లో నిర్వహించిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సక్రమంగా సాగక పోవడం పై రీసర్వే చేయాలనీ పై అధికారుల నిండి ఆదేశాలు రావడంతో మండల పరిధిలోని,పంచాయతీ,సచివాలయాల సిబ్బంది గురవుతున్నారు.

## కుమ్మూరులో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహణ



**చింతూరు పెన్ పవర్ మర్చి 18 :**కుమ్మూరు గ్రామంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆదేశాలు, రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని మూడవ రోజుగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ జమాల్ ఖాన్ రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి పథకాల వివరాలను వివరించారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు విడతలుగా ఒక్కో రైతు ఖాతాలో రూ.20,000 జమ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దివ్యాంగుల శక్తి పేరుతో ప్రారంభించిన కొత్త కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, వారి సహాయకులకు 50 శాతం రాయితీతో ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లెల్లి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, క్లస్టర్ ఇంచార్జి ఓబులునేని నరసింహారావు చౌదరి, సొసైటీ అధ్యక్షుడు చిట్టిబాబు, సభ్యులు అనిగి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

* ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 18:**'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకం లో రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని దివ్యాంగులు అన్ని రంగాలలోనూ రాణించాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆకాంక్షించారు. బుధవారం స్థానిక రూరల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద 'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దివ్యాంగులకు ఆర్థిక భద్రత, స్వావలంబన, గౌరవ జీవనం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పింఛన్లు, సహాయక పరికరాలు, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సేవలను విస్తృతంగా అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుండి రూ.6,000కు పెంచిందని గుర్తు చేశారు.


హుకుంపేట నుండి కడియం వరకు, తిరిగి రూరల్ ఎంపీడీవో కార్యాలయం వరకు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.

అనంతరం దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయిరాం, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, రాష్ట్ర రైతు నాయకులు అన్నశీదేవుల చంటి, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు పందూరి అప్పారావు, దాలిపర్తి వేమన, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, మద్దా మణి, పిల్ల తనూజ, గంగిన జాహ్నవి, నిమ్మలపూడి రామకృష్ణ, గుర్రపు సత్యనారాయణ, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, వాసంశెట్టి నాగబాబు, చలమూరి సత్యనారాయణ, కక్కల రమేష్, ఎంపీడీవోలు సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్ కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి : కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 18:**దివ్యాంగ శక్తి" పథకం కింద దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని స్థానిక హైటెక్ బస్టాండ్ వద్ద కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల చెరువు నుండి జిల్లా కలెక్టరేట్ వరకు రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి , కలెక్టర్ కీర్తి చేకూరి లు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి వారిలో ఉత్సాహం నింపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ. దివ్యాంగుల ప్రయాణాన్ని సులభతరం చేస్తూ వారిలో ఆత్మవిశ్వాసం నింపేలా ప్రభుత్వం 'దివ్యాంగ శక్తి' పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులు ఐదు రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిం చవచ్చని తెలిపారు. వీటిలో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 21 కేటగిరీల్లో వైకల్యం ఉన్న దాదాపు 40 వేల మంది దివ్యాంగులకు ఈ పథకం లో లబ్ధి చేకూరు తుందన్నారు. విద్య, వైద్యం, స్వయం ఉపాధి, ఉద్యోగావకాశాలు తదితర అన్ని రంగాల్లో దివ్యాంగులు ఆత్మనిర్భరులుగా ఎదగడానికి ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రివర్యులు గతంలో ప్రకటించిన 7 పథకాలలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని "దివ్యాంగ శక్తి" అమలు చేస్తున్నట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం లో ప్రభుత్వం మానవీయ దృక్పథంతో పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, డి.ఆర్.ఓ టి. సీతారామమూర్తి, జిల్లా ప్రజా రవాణా అధికారి వై.ఎస్.ఎన్. మూర్తి, ఏ.వో మహమ్మద్ అలీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## పెన్షనర్లకు విశ్రాంత జీవనం ఆనందమయం చేసుకోవాలి



**జడ్. పి. చైర్మన్ వేణుగోపాలరావు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 18 :** ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ గౌతమీ నేత్రాలయం సౌజన్యంతో ధవళేశ్వరం పెన్షనర్స్ భవన్ లో ఉచిత నేత్ర వైద్య శిభిరం లో సుమారు వంద మంది గ్లూకోమా, రెటీనా, కేటరాక్ట్ (శుక్లాలు) వంటి పరీక్షలు చేయించు కున్నారని అద్యక్షులు యర్రమోతు ధర్మరాజు తెలియజేశారు. ముఖ్య అతిధి గా విచ్చేసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు గౌతమీ నేత్రాలయం రిటైరయిన ఉద్యోగులకు మొబైల్ వైద్య శిభిరాన్ని ప్రారంబించారు, ఈ సందర్బంగా వేణు గోపాలరావు మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగులు వివిద రకాల వైద్యం కోసం పెన్షన్ కార్యాలయంలోనే పరీక్షలు చేయించి ఔషదాలు అందించడం మంచి పరిణామమన్నారు, వృద్దాప్యంలో అందరూ ఐకమత్యంగా, ఆహ్లాదంగా ఉండడంతో ఆయుర్దాయం పెరుగు తుందన్నారు. అద్యక్షులు ధర్మరాజు మాట్లాడుతూ కంటి, పంటి, ఫిజియోథెరఫీ, ఫిజికల్ ఫిట్నెస్,న్యూ ట్రిషన్, ఆయుర్వేద తదితర వైద్య శిభిరాలు ప్రతీ నెలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌతమీ నేత్రాలయ ప్రోగ్రాం మేనేజర్ కె. వి. వి. ఎస్. ఫణికుమార్ తొంబైఆరు మంది కి వివిద కంటి పరీక్షలు చేయడం జరిగింది, నలబై మందికి శస్త్రచికిత్సల కొరకు గౌతమీ నేత్రాలయం ను సంప్రదించ వలసిందిగా సూచించారు, పెన్షనర్స్ ప్రతినిదులు దువ్వూరి కామేశ్వర శర్మ, ఉర్రింకల సత్యనారాయణ, కమిడి వెంకటేశ్వర్లు, నల్లి విజయమోహన్, ఐ. వి. సుబ్బారావు, వెంపరాల వెంకటేశ్వర్లు,తోరం కేశవ రావు, కురుముద్దాలి రామారావు, అశోక్ బాబు, రంగారావు, సమర్తకుర్తి రాంబాబు, సుబ్బారావు, అంజూరి సూర్యారావు, కొండా సూర్యనారాయణ, శ్రీరంగం వెంకటేశ్వర్లు, పినిశెట్టి సత్యనారాయణ, వాణికుమారి తదితర విశ్రాంతి ఉద్యోగులు, గౌతమీ నేత్రాలయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

## ఆస్తి పన్ను బకాయిలపై 50 శాతం వడ్డీ రాయితీ సద్వినియోగం చేసుకోవాలి



**కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 18:**మార్చి చివరి నాటికి ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో ఇంటి పన్ను, ఖాళీ స్థలము పన్ను, నీటి ఛార్జీలు వెంటనే చెల్లించాలని కమిషనర్ రాహుల్ మీనా కోరారు. బుధవారం రెవెన్యూ అధికారులతో కలిసి నగరంలో పన్ను బకాయిదారుల నివాసాలకు వెళ్లి వారితో మాట్లాడారు. నెలాఖరులోపు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించినట్లయితే.. 50 శాతం వడ్డీ రాయితీ పొందవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. బకాయిలు ఉన్న వారికి నీటి కనెక్షన్, విద్యుత్ కనెక్షన్, ఇతర కార్పొరేషన్ సేవలు నిలిపివేయడం జరుగుతుందని వెల్లడించారు. మొండి బకాయిలను వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో ఆస్తి జప్తు చేయడం జరుగుతుందన్నారు. సకాలంలో పన్నులు చెల్లించి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చే నెల నుంచి పన్ను బకాయిలపై పూర్తి వడ్డీ పడుతుందని, బకాయిదారులు వెంటనే పూర్తి పన్ను చెల్లించాలని సూచించారు. చెల్లింపుదారులకు సౌకర్యంగా ఉండేందుకు సెలవు దినాల్లోనూ నగదు కౌంటర్లు తెరిచి ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి, పన్నులు సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 50 శాతం వడ్డీ రాయితీపై విస్తృత ప్రచారం కల్పించాలని వార్డు పరిపాలనా కార్యదర్శులకు సూచించారు. ఎస్ఎంఎస్, వాట్సాప్ ద్వారా డిజిటల్ నోటీసులు పంపించి బకాయిల వివరాలు తెలియజేయాలన్నారు. అనంతరం పన్ను చెల్లింపు కౌంటర్లను సందర్శించారు. ఆయన వెంట డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, ఇతర రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయం నకు అడ్డతీగల మండలనీ కి చెందిన లోహిత్ బాల్ రెడ్డి ఎంపిక...




**అడ్డతీగల ,పెన్ పవర్,మార్చి18:** అడ్డతీగల మండలం లో ఎం.పీ.పీ స్కూల్ పాపంపేట , అదే గ్రామానికి చెందిన బట్టు .లోహిత్ బాలు రెడ్డి 5వ ,తరగతి, తండ్రి వీర వెంకటరమణ ,తల్లి గంగాభవాని వీరు సాధారణ వ్యవసాయ కూలీ కుటుంబం నకు చెందినవారు, ఇటీవల జరిగిన జవహర్ నవోదయ విద్యాలయం 6వ తరగతి లోకి ప్రవేశానికి 81 మార్కులతో కోతులగుట్ట, ఎటపాక మండలం నవోదయ విద్యాలయం నకు విద్యార్థి ఎంపిక అయ్యాడు. ఈ విద్యార్థి ఉన్నతకి చీడి.బాలరాజు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కె.లక్షణ స్వామి ,వి.హేమిన వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం విజయానికి కారణం అని మండల విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాసరావు , విద్యార్థి లోహిత్ బాలురెడ్డిని, ఉపాధ్యాయులను అభినందించారు.

## విభిన్న ప్రతిభావంతుల్లో ఆత్మస్థైర్యం నింపేలా సంక్షేమం అమలు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

దివ్యాంగులకు ప్రభుత్వం చేయూత : ఎమ్మెల్సీ సోము వీర్రాజు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 18:**విభిన్న ప్రతిభావంతులలో ఆత్మస్థైర్యం నింపేలా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.


ఆర్టీసీ కాంప్లెక్స్‌లో 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్ ఎల్ సి సోము వీర్రాజు లు విభిన్న ప్రతిభావంతులతో కలిసి బస్సులో ప్రయాణించి, వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుకగా ఈ 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులతో పాటు వారి వెంట వచ్చే సహాయకులకు ఆర్టీసీ బస్సుల్లో గుర్తించిన కేటగిరీలలో 50 శాతం టికెట్ రాయితీ కల్పించినట్లు పేర్కొన్నారు.

దివ్యాంగుల సంక్షేమం కోసం ఉపాధి రుణాలు, సబ్సిడీపై త్రిచక్ర వాహనాలు తదితర సహాయాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా వారి జీవితాల్లో భరోసా నింపుతోందని తెలిపారు. అనంతరం తిలక్ రోడ్డులోని ఎమ్మెల్యే నివాసంలో దివ్యాంగులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ (ఆర్ఎంసి) ఎస్. వెంకటరమణ, సెక్రటరీ (ఆర్ఎంసి) శైలజవల్లి, ఏపీఎస్‌ఆర్టీసీ డిపో మేనేజర్ కె. మాధవ్, పీఆర్వో బి.ఎస్. కుమార్, ఎస్.ఎం. ఏ.వి. రావు, కూటమి నాయకులు కుడుపూడి సత్తిబాబు, , అత్తి సత్యనారాయణ, కాశీ నవీన్ కుమార్, నక్కా చిట్టిబాబు, పిక్కి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు: 100 శాతం హాజరు నమోదు. పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన అడ్డతీగల ఎంపీడీవో కుమార్..

**అడ్డతీగల, పెన్ పవర్,మార్చి 18;**మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను బుధవారం అడ్డతీగల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్ సందర్శించారు. నేడు జరిగిన హిందీ పరీక్షా కేంద్రాన్ని ఎంపీడీఓ తో పాటు మండల విద్యాశాఖాధికారి పి. శ్రీనివాసరావు కలిసి స్వయంగా పర్యవేక్షించారు. ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 127 మంది విద్యార్థులు ఉండగా, 68 మంది బాలురు మరియు 59 మంది బాలికలు అందరూ హాజరయ్యారని, ఒక్కరు కూడా గైర్హాజరు కాలేదని అధికారులు తెలిపారు. పరీక్షలు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో, నిబంధనల ప్రకారం జరుగుతున్నాయని ఎంపీడీఓ ఈ సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేశారు. 100 శాతం హాజరు నమోదు కావడం విశేషమని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించామని అధికారులు పేర్కొన్నారు.



# క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు








**✹ ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి**

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 18.**విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే విజయ శిఖరాలను అధిరోహించవచ్చని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి. దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. ఏపీ నిట్ లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ క్లబ్' మరియు విద్యార్థి కార్యకలాపాలు & క్రీడల విభాగం సంయుక్తంగా నిర్వహించిన క్రీడా పోటీలు 2025-26 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాభ్యాసంతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు.
శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు.
విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, క్రమం తప్పకుండా సాధన చేస్తూ తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని హితవు పలికారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓటమి ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా పట్టుదలతో కృషి చేస్తే విజయం తప్పక వరిస్తుందని వివరించారు. విద్యార్థి సంక్షేమ డీన్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు అందిస్తున్న ప్రత్యేక శిక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న ఆచార్యులు డాక్టర్ శ్రీనివాసన్ మాట్లాడుతూ నిట్ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థులకు (బాలురు, బాలికలకు) మరియు అధ్యాపక సిబ్బందికి వేర్వేరుగా 16 రకాల క్రీడలు, 16 రకాల అథ్లెటిక్ పోటీలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 6వ తేదీన నిర్వహించనున్న వార్షిక క్రీడా దినోత్సవంలో పోటీల్లో గెలుపొందిన విజేతలకు పతకాలు మరియు ధృవపత్రాలను అందజేయనున్నామని వివరించారు. ముందుగా రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని, క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ రాజేశ్వర రెడ్డి, డాక్టర్ సునీల్, సాస్ సహాయకులు సంధ్యారాణి, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో వీధిలైట్లు వెలగక అగచాట్లు పడుతున్న గ్రామస్తులు...



**అడ్డతీగల పెన్ పవర్ మార్చ్ 18:**మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కు ఎదురుగా ఉన్న వీధిను మరికొన్ని వీధుల్లోనూ గత నెల రోజులుగా వీధిలైట్లు పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో ఈ వీధి అంతా అంధకారంలో ఉండిపోవడం వల్ల నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు ముఖ్యంగా నానా అవస్థలకు గురవుతున్నారు.
ప్రధాన కూడలికి మరియు పోలీస్ స్టేషన్‌కు సమీపంలో ఉండే ఈ వీధిలో లైట్లు వెలగకపోవడం వల్ల రాత్రి వేళల్లో చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయాందోళనలకు గురవుతున్నారు. పూర్తి చీకటి అలుముకోవడంతో వీధి కుక్కల బెడద విపరీతంగా ఉంది, పాములు, కీటకాల ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా, అంధకారం కారణంగా రాత్రి వేళల్లో దొంగతనాలకు, అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఏర్పడుతోందని వారు వాపోతున్నారు.
ఈ ప్రధాన సమస్యపై ఇప్పటికే పలుమార్లు సంబంధిత స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, వారి నుండి కనీస స్పందన కరువైంది. నెల రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. పదేపదే మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారుల తీరుపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తక్షణమే మరమ్మతులు చేపట్టి వీధిలైట్లను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# పుంతలో ముసలమ్మ తల్లి జాతర ప్రారంభం.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 18.**తాడేపల్లిగూడెం సవిత్రి పేట లోని శ్రీ శ్రీ శ్రీ పుంతలో ముసలమ్మ తల్లి జాతర సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారికి గరగను సమర్పించిన మన తాడేపల్లిగూడెం నియోజకవర్గం సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడువారితోపాటు గొర్రెల శ్రీను,మాకరాజు సతీష్, కలిశెట్టి తాతారావు, బూడి ప్రసాద్, వార్డ్ ఇంచార్జ్ లు కిరణ్ రెడ్డి, దత్త సాయి, దొర, అర్జున రావు, నాగ భూషణం, తానేటి అజయ్, గోబ్బిల్లా అజయ్, సర్పంచ్ లు ఎలిపే గాంధీ, కునుకు పుల్లయ్య మాజీ సర్పంచ్లు వింజమూరి శ్రీను ,ఎంపీటీసీలు మార్లపూడి సుబ్బారావు, సెనగని శ్రీను, తిరుపతి వెంకటేశ్వరావు, రాజు, బాబీ, చెప్పేళ్ల సురేష్, బొంత గంగరాజు, మార్లపూడి సురేష్, గోక వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# గౌతమీ సూపర్ బజార్ అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని వైసీపీ నేతలు నిరసన

**హై కోర్టు ఆదేశాలు అమలు చేయాలని మున్సిపల్ అధికారులకు వినతి పత్రం**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 18:**స్థానిక దేవి చౌక్ పశువుల ఆసుపత్రి వద్ద గల గౌతమి సూపర్ బజార్ అక్రమ కట్టడాలను హై కోర్టు ఆదేశాలు అమలుపరిచి కూల్చివేయాలని డిమాండ్ చేస్తూ వైసీపీ నాయకులు బిల్డింగ్ ఎదురుగా బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్, పార్లమెంట్ సమన్వయ కర్త డాక్టర్ గూడూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో గౌతమి సూపర్ బజార్ లో తాను రూ 5 కోట్లు ముడుపులు తీసుకున్నానని వేల కరపత్రాలు నగరం అంతా వెదజల్లిన ప్రస్తుత ఇవిఎం ఎమ్మెల్యే నీచ రాజకీయాలకు తెరలేపిన ప్రబుద్ధుడన్నారు. హై కోర్టు లో పిటిషన్ వేసి కూల్చివేయాలని ఆదేశాలు తెచ్చుకుని తన నిజాయితీ, నిరూపించుకున్నానని, ఇప్పుడు ముడుపులు తీసుకున్నది ఎవరో ప్రజలకు తెలిసిదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కనీసం సెల్లార్ పార్కింగ్ లేదని, తూర్పు వైపు 13 అడుగులు, ఉత్తరం వైపు 19 అడుగులు వదలకుండా, పోసిషన్ సర్టిఫికెట్ లేకుండా షాపులను అద్దెకు ఇవ్వడం అప్రజాస్వామ్యమన్నారు. ఈ అక్రమ కట్టడంపై స్థానిక ఎమ్మెల్యే మాట్లాడరని, జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్లానింగ్ అధికారులు నిబంధనలు ఉల్లంఘించిన ఈ కట్టడాన్ని కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కోర్టు ఆదేశాలు ఉన్నాయని వాటిని తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో నిరసన ఉధృతం చేసి న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం చేస్తుందని భరత్ హెచ్చరించారు.
తదనంతరం పార్టీ శ్రేణులతో కలసి మున్సిపల్ కార్యాలయంలో హై కోర్టు ఆదేశాలు అమలుపరిచి గౌతమి సూపర్ బజార్ అక్రమ కట్టడాలను కూల్చివేయాలని అధికారులకు భరత్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, వార్డు ఇంచార్జీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ముస్లింలకు కూటమి ప్రభుత్వం అండ

**✹ మత సామరస్యాన్ని కాపాడే రంజాన్ ఇఫ్తార్ విందులో బోడ్డు వెంకట రమణ చౌదరి**





**సీతానగరం, పెన్ పవర్, మార్చి 18:**కూటమి ప్రభుత్వంలో ముస్లిం సోదరులకు సంక్షేమం అందజేస్తూ వారి మత విశ్వాసాలను కాపాడుతూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపట్ల ముస్లింలు హర్ష వ్యక్తం చేస్తున్నారని తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. బుధవారం సీతానగరం మండలంలోని వంగలపూడి గ్రామపంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గద్దె శ్రీనివాసరావు గృహం వద్ద నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని ప్రతి ఒక్కరు తమ తమ స్థాయిలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత రంజాన్ తోఫా కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గద్దె శ్రీనివాస్ రావు ను అభినందించారు. ముస్లిం అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో షాదీ ఖజానాల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. గత టిడిపి హయాంలో హైదరాబాదులో మక్కా భవనం నిర్మించి ప్రస్తుతం గుంటూరులో నూతనంగా మక్కా భవనం నిర్మించారని గుర్తు చేశారు. ఈ పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకుని చేస్తున్న ఉపవాస దీక్షల్లో నియమనిబంధనలతో ఉపవాసదీక్షల్లో పాల్గొంటారని అన్నారు.ఆ అల్లా చల్లని చూపుతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరీమణులకు చీరల పంపిణీ చేశారు. అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గద్దె వెంకటకృష్ణ చౌదరి (నళిని), వలవల రాజా, సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గెడ్డం తిమ్మారావు, సొసైటీ చైర్మన్ లు కాండ్రు శేఖర్, మద్దిపాటి సుజీరాజు, ఘంటా రామకృష్ణ, గద్దె నాని,నీరుకోండ శివ, కాండ్రు శ్రీనివాసరావు, కంటే కేశవరావు, గుర్రం ఉదయ్ భాస్కర్ రావు, పెండ్యాల ఆశన్న బాబు, చిట్టూరి రంగారావు, సీతానగరం మండల టిడిపి అధ్యక్షురాలు కాద్రుపు నాగమణి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి




**ఏఎస్పీ బొడ్డు హేమంత్ పిలుపు**

**చింతూరు పెన్ పవర్ మర్చి 18 :** రంజాన్, ఉగాది పండుగల సందర్భంగా ప్రజలు మత సామరస్యం పాటిస్తూ శాంతియుతంగా పండుగలను జరుపుకోవాలని చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్ పిలుపునిచ్చారు. ఈ మేరకు చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లిం, హిందూ మత పెద్దలను స్టేషన్‌కు ఆహ్వానించి శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. పండుగల సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరస్పర సహకారంతో జరుపుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా కొందరు ప్రజలు మాంసపు దుకాణాలను రోడ్డు పక్కన కాకుండా దూరంగా ఏర్పాటు చేయాలని, సంత రోజు రహదారులపై దుకాణాలు ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలకు సంబంధించిన సమస్యలు ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఏఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, ముస్లిం మత పెద్దలు, సమరత సేవ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# యార్లగడ్డ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈవో మల్లేశ్వరరావు



**వై రామవరం, పెన్ పవర్, మార్చి 18 :** మండలంలోని యార్లగడ్డ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి మల్లేశ్వరరావు బుధవారం తనిఖీ చేశారు.
మాల్ ప్రాక్టీస్ లేకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సి ఎస్, డి వో లకు సూచించారు. పోలవరం జిల్లాలో 105 పాఠశాలలకు చెందిన 4,159 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. డీఈఓ వెంట వై రామవరం ఎంఈఓ 2 ఎం జోగేశ్వరరావు ఉన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# వృధాగా పోతున్న త్రాగునీరు

* చూసినా పట్టించుకోని సచివాలయం సిబ్బంది





**వై రామవరం, పెన్ పవర్, మార్చి18:** వేసవిలో నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పైపులు లీకైన కారణంగా నీరు వృధాగా పోతున్న సచివాలయం సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు.

గ్రామస్తుల తెలిపిన వివరాలు ప్రకారం మండలంలో దాలిపాడు పంచాయతీ దాలిపాడు సచివాలయం దగ్గర మంచినీటి పైపులైను పగిలిపోవడంతో త్రాగునీరు వృధాగా పోతుందని గ్రామస్తులు తెలిపారు. సచివాలయం సిబ్బంది అందరూ చూస్తూ విధులకు హాజరవుతున్న లీకేజ్ ని నివారించలేదని గ్రామస్తులు అంటున్నారు. మెటల్ లోడుతో లారీ వచ్చిందని, దానీ బరువుకు భూమిలో ఉన్న పైపులైన్లు పగిలిపోయాయని తెలిపారు. నీరు లీకై వృధాగా పోతుందని సచివాలయం సిబ్బందికి చెప్పిన పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. వాటర్ పైపు పగిలిపోవడంతో నీరు లీకైన ప్రాంతంలో మట్టి పైపులైన్ లోకి పోతుందని, దీనివల్ల కలుషితమైన నీటిని త్రావలసి వచ్చే పరిస్థితులు ఉన్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పగిలిపోయిన పైపులను వెంటనే మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# సామాజిక న్యాయం కోసం కృషి చేసిన తొలి దళిత కవి కుసుమ ధర్మన్న

కుసుమ ధర్మన్న జాతీయ విశిష్ట సేవ పురస్కారాలు ప్రధానం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,మార్చి 18**

అసమానతలు లేని సమాజం, సామాజిక న్యాయం, అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసిన తొలి తెలుగు దళిత కవి కుసుమ ధర్మన్న అని వక్తలు కొనియాడారు. గామాన్ 4వ బ్రిడ్జ్, ప్రకృతి వేదిక లో తొలి తెలుగు దళితకవి, వైద్య విద్వాన్, జయభేరి పత్రికా సంపాదకులు, స్వాతంత్ర్య, సామాజిక, సామ్యవాద భావాజాలకుడు, దళితుల ఆలయ ప్రవేశమునకై ఉద్యమించి ఆశువులు బాసిన తొలి దళిత మహాకవి కుసుమ ధర్మన్న అని ఆన్నారు. ధర్మన్న 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మాజీ ఎంపీ జీవి హర్ష కుమార్ సభాధ్యక్షులుగా ఉన్నారు. కుసుమ ధర్మన కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాధా కుసుమ మాట్లాడుతూ, పత్రికా సంపాదకునిగా కుసుమ ధర్మన్న జయభేరి వారపత్రిక లో తన జాతి జనుల సమస్యలను విశ్లేషించి, ప్రచురించడంలో ఆది ఆంధ్రుల్లో చైతన్యం తీసుకువ చ్చారన్నారు నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు, కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ మాట్లాడుతూ, అంబేద్కర్ ను రాజమండ్రి రప్పించడం ,గాంధీజీని దళితవాడలకు రప్పించి

దళితులలో చైతన్యం నింపారన్నారు. 1921లో మాకొద్దీ నల్ల దొరతనం అంటూ వెలిగెత్తి చాటారన్నారు. మాజీ ఎంపీ జీ.వి.హర్ష కుమార్ మాట్లాడుతూ, దళిత జాతుల ఆత్మగౌరవ కోసం, అంటరాని తనానికి వ్యతిరేకంగా జయభేరి మ్రోగించిన తొలితెలుగు దళిత కవితావైతాళికుడు కుసుమ ధర్మన్న అన్నారు. ఈ సందర్భంగా కుసుమ ధర్మన్న జాతీయ విశిష్ట సేవా పురస్కారాలతో సామాజిక ఉద్యమ గాయకులు, రచయిత జి.జయరాజు ను, విశ్రాంత సీనియర్ రచయిత డాక్టర్ బండి సత్యనారాయణ, లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విమల సాహితి, అకాడమీ అధ్యక్షులు డాక్టర్ జెల్ది విద్యాధర్, సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత, డాక్టర్ మెర్సి మార్గరేట్, ఆచార్య చిలుకోటి కూర్మయ్య , ఆచార్య చల్లపల్లి స్వరూపారాణి ,పూర్వ తెలుగుశాఖాధ్యక్షులు, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆచార్య తరపట్ల సత్యనారాయణ, పి. బడే సాబ్, గంటా మనోహర్ రెడ్డి, డి. భాస్కర్, డా. చిన పెద్ది రాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దళిత నాయకులు , , బి. రాజకుమారి, కుసుమ సుహాసిని, కుసుమ ప్రసాద్ , కాశి నవీన్ కుమార్, అజ్జరపు వాసు, ఉసురిమర్తి రామారావు,తంబా జాన్ బాబు, రేగుళ్ళ శ్రీధర్, ఎలిపే శ్రీనివాస్, గండి స్వామి ప్రసాద్, ఎల్.వి. ప్రసాదరావు,,జంగం సుబ్బారావు, జంగం దాసు,కొత్తూరి భీమ బాలరాజు,కుండ్ల శ్రీనివాస్, తుమ్మల తాతారావు,బత్తిన పరదేశీబాబు, జి.వి. సుందర్,ఎర్ర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గోకవరం సామాన్య ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప టీం సభ్యులు.






**గోకవరం పెన్ పవర్ మార్చి 18:**-ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలతో పాటు నాణ్యమైన ప్రమాణాలు పాటించే ఆసుపత్రులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమం లో భాగంగా గోకవరం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని కాయకల్ప (నేషనల్ క్వాలిటీ ఎస్యు రెన్స్ సర్టిఫైడ్) బృందం సందర్శించింది. కేంద్ర బృందం డాక్టర్ కృష్ణ చైతన్య, శ్రీనివాసరావు, నవీనా ఆధ్వర్యంలో ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను సమీక్షించారు.ఓపి విభాగం,పేర్లు నమోదు, పరీక్షలు చేసే(కేంద్రం) యంత్రాలు, శస్త్ర చికిత్స,గది,పరికరాలు,ఎక్స్ రే,ఫార్మసీ విభాగాలు, జనరల్ వార్డులు, మహిళా వార్డులు,అత్యవసర వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసు కున్నారు. నీటి సరఫరా, పారిశుధ్యం, పచ్చదనం వంటి అంశాలపై కేంద్రం కమిటీ సమీక్షించడం జరిగింది. క్షేత్ర స్థాయిలో గుర్తించిన అంశాలను నమోదు చేసుకున్నారు. ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు, విద్యుత్ ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసరమైన చర్యలు, సిబ్బంది దుస్తులు, సమయపాలన పై వివరాలు నమోదు చేసుకున్నారు. రోగులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించి గోకవరం ఆస్పత్రిలో అందించే సేవలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం ప్రభుత్వ ప్రధాన వైద్యురాలు




డా.రామలక్ష్మి, డా.ఝాన్సీ రాణి,డా. భాగ్యశ్రీ, డా. మధు,డా. వైశాలి,హెడ్ నర్స్ విమల, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, అల్లాడ అరుణ, పిట్ట అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మధ్యాహ్నభోజనం ఆరోగ్యకరంగా ఉండాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి.






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 18.** పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం, ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు చేశారని,ఈ పథకం ప్రయోజనాలను విద్యార్థులకు పూర్తిగా అందే విధంగా ఉపాధ్యాయులు,సిబ్బంది కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం తీరు తెన్నులను ఎమ్మెల్యే బుధవారం పరిశీలించారు. ఆహారంలో రుచి,నాణ్యత, పరిశుభ్రతల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి ఆహారాన్ని రుచి చూశారు చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు బాగుందని,విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. భావి పౌరులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి,నాణ్యమైన విద్యాబోధన చేయాలనే లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి,ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు. దేశ భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనకరమైన ఈ పథకం లక్ష్యాలను నెరవేర్చడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మధ్యాహ్న భోజన సిబ్బంది, నిస్వార్ధంగా కృషి చేయాలన్నారు. సొంత బిడ్డలతో సమానంగా విద్యార్థులను ఆదరించాలని సూచించారు. ఈ పథకానికి “మధురాన్నం ‘ అందిస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, ఆకాశపు స్వామి,వర్తనపల్లి కాశి, చాపల రమేష్,పాలూరి వెంకటేశ్వరరావు, పసల కొండ, ఎన్.వి, దువ్వ శ్రీనివాస్, గడ్డం నాని, నల్లగంచి రాంబాబు,కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# నవోదయ కు ఎంపికైన తరుణిక



**గంగవరం, పెన్ పవర్, మార్చి 18:**మండల కేంద్రమైన గంగవరంలోని లూథరన్ ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న చవలం తరుణిక నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి ప్రవేశం పొందింది. కేంద్ర నవోదయ విశ్వవిద్యాలయం ఐదో తరగతి ప్రవేశానికి ఇటీవల నిర్వహించిన ప్రవేశ పరీక్షకు హాజరైన తరుణిక మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో ప్రవేశం పొందినట్లు ఎంఈఓ 2 మల్లేశ్వరరావు తెలిపారు. తరుణిక నవోదయ ప్రవేశం పొందినట్లు సమాచారం అందుకున్న ఆయన బుధవారం పాఠశాలను సందర్శించి బాలికను అభినందించారు. తరుణిక ఎంపిక పట్ల మండలంలోని పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



# దివ్యాంగుల సంక్షేమం సామాజిక బాధ్యత: ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 18:**సాటి మనుషులుగా దివ్యాంగులను ఆదరించడం, వారి సంక్షేమానికి కృషి చేయడం, ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తించాలని, శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండులో బుధవారం “దివ్యాంగుల శక్తి“ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ పథకంతో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. దివ్యంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, వారి కష్టనష్టాలని అడిగి తెలుసుకున్నారు. తాడేపల్లిగూడెం గ్రామీణ మండలం, పెద్ద తాడేపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు భూమి శ్రీనివాస్ పిల్లల చదువుల నిమిత్తం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సొంత నిధులు రూ.10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వాటన్నిటిలోకి అత్యంత మానవీయ పథకంగా ఆయన అభివర్ణించారు. సాటి మనుషులతో కలిసి జీవనం సాగించేందుకు దివ్యాంగులకు అవసరమైన తోడ్పాటు అందించవలసిన బాధ్యత ప్రభుత్వంతోపాటు, సమాజంలో ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీనివాస్ తాడేపల్లిగూడెం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గంలో అన్ని రోడ్లు ధ్వంసం అయ్యాయని, బస్సులు, ఆటోలు, వాహనాలు తిరగలేని దారుణ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ పరిస్థితిలో ఎమ్మెల్యేగా ఎన్నికైన మరుక్షణం నుంచి రోడ్ల నిర్మాణానికి అహర్నిశలు శ్రమించారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకొరత ఉన్నప్పటికీ, పట్టుదలతో నిధులు సాధించారని అన్నారు. శాసనసభలో అనేక పర్యాయాలు తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించి, నిధులు సాధించారని అన్నారు. నిస్వార్ధంగా, నిజాయితీతో అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ కు ప్రతి ఒక్కరు అండదండలు అందించాలని తాతాజీ అన్నారు.దివ్యాంగులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజరాజేశ్వరి, ఆర్టీసీ డిఎం ధనమ్మ, బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి, బొలిశెట్టి రాజేష్, తోటరాజ, పుల్లా బాబి, చాపల రమేష్, వాడపల్లి సుబ్బరాజు, పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, పసల కొండ,గొర్రెల శ్రీధర్, దువ్వ శ్రీనివాస్, పై బోయిన రఘు, పై బోయిన వెంకటరమణయ్య, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మండపేట నియోజకవర్గం ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు.

**ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు.**




**మండపేట. పెన్ పవర్.మార్చ్ 18** :ప్రకృతి పునరుద్ధరణ సంకేతమైన ఉగాది పర్వదినం సందర్భంగా, రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, మండపేట నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ తెలుగు క్రొత్త సంవత్సరం అందరి ఇండ్లలో సంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి నింపాలని ఆయన కోరుకున్నారు. మండపేట ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం ఆనందాలతో మిళితమై ఉండాలని ఆశించారు. ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని తోట త్రిమూర్తులు కోరుకున్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగాది శోభాయమానంగా మారి, అందరి హృదయాల్లో కొత్త ఆశలు చిగురించాలని ఆయన ఆకాంక్షించారు. మండపేట ప్రజల ప్రేమ, మద్దతు తనకు ఎప్పుడూ ప్రేరణ అని తోట త్రిమూర్తులు తెలిపారు. ఈ ఉగాది అందరికీ శుభప్రదమైన సంవత్సరంగా నిలవాలని ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగన్ ను కలిసిన మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి.




**మండపేట. పెన్ పవర్.మార్చి 18** :మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ మండపేట పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి బుధవారం కలిశారు. తాడేపల్లి లోని జగన్ నివాసం లో ఆమె ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె భర్త పతీవాడ రమణ, ఓం జ్యువెలరీ అధినేత కొమ్ము రాంబాబు లతో కలిసి జగన్ తో భేటీ అయ్యారు. మంగళ వారం తో చైర్ పర్సన్ పదవి కాలం ముగిసింది. ఈ నేపథ్యంలో అధినేత జగన్ ను కలవడం ప్రాధాన్యత ను సంతరించుకుంది. ఈ సందర్భంగా మండపేట నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి ఆయన అడిగి తెలుసుకున్నారు. తనకు అవకాశం ఇచ్చినందుకు జగన్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి కంచుకోట గా ఉన్న మండపేట మున్సిపాల్టీ లో తాము పోటీ చేసి గెలుపొందినట్లు వివరించారు. జగన్ వలనే తను చైర్ పర్సన్ అయ్యాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జగన్ వారితో మాట్లాడుతూ పార్టీ అవకాశాలు ఇస్తుందని పేర్కొన్నారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన ను అడ్డుకొని ప్రజల పక్షాన పనిచేయాలని చెప్పారు. తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని జగన్ అన్నారని రాణి స్థానిక మీడియా కు తెలిపారు.

## నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలయ తప్పవు- సిఐ పి. వీరబాబు



**అమలాపురం/ అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 18:** ఇటీవల మందుగుండ తయారు కేంద్రంలో జరిగిన ప్రమాదంతో పోలుసు అధికారులు మందుగుండు తయారి కేంద్రాలు, గోదామలను తణీకీలు ముమ్మరం చేసారు. దీనిలో భాగంగా
అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్కెట్ ఏరియాలో రెండు చోట్ల , పేరూరు గ్రామంలో రెండు చోట్ల ఇల్లీగల్ ఫైర్ క్రాకర్స్ గురించి సమాచారం రావడంతో సిఐ పి. వీరబాబు, ఎస్ఐ శ్రీనివాసు ఆకస్మికంగా తనిఖీలు చేసారు . షాపు యజమానులకు అనుమతి లేకుండా ఫైర్ క్రాకర్స్ ను నిల్వ ఉంచిన ,అమ్మిన అది చట్టరీత్యా నేరం అని వివరించడం జరిగింది. అందుకు విరుద్ధంగా ఏవిధమైన అమ్మకం కొనుగోలు నిల్వ వంటి చర్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## చెత్త నుంచి సంపద.. మొల్లేరు గ్రామంలో వర్మి కంపోస్ట్ అమ్మకాల ప్రారంభం







**గంగవరం, పెన్ పవర్, మార్చి 18** :పోలవరం జిల్లా గంగవరం మండలంలోని మొల్లేరు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన "చెత్త నుండి సంపద తయారీ కేంద్రం"ను జిల్లా పంచాయతీ అధికారి పి. చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో తయారైన వర్మి కంపోస్ట్‌ను ఇద్దరు మహిళా రైతులకు ఆయన చేతుల మీదుగా విక్రయించి అమ్మకాలను ప్రారంభించారు.గ్రామస్థాయిలో వ్యర్థాలను వినియోగిస్తూ ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని, ఈ తరహా కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడతాయని డిపిఓ సూచించారు. మహిళా రైతులు కూడా సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వై. లక్ష్మణరావు, డిప్యూటీ ఎంపిడిఓ కె. నర్సింగరావు, డి.పి.ఆర్.సి కోఆర్డినేటర్ సుబ్బారావు, సర్పంచ్ కుంజం లక్ష్మి, పంచాయతీ డెవలప్మెంట్ అధికారి ఎస్. వీరభద్రరావు, జె.ఎ.బి.సి.డి వీరబాబు, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలే కాదు.

**ఇవ్వన్ని హామీలు కూడా అమలు చేసే ఘనత కూటమి ప్రభుత్వనిది.**

**మండపేటలో దివ్యాంగ శక్తి పథకం ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ.**



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 18** :ఎన్నికల ముందు ఇచ్చిన హామీల తో బాటు ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తున్న ఘనత కేవలం కూటమి ప్రభుత్వం కు మాత్రమే దక్కుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు.దివ్యాంగులకు ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం మండపేట పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ దివ్యాంగులతో కలసి ఆర్.టి.సి బస్సులో ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, కేపీ రోడ్ , కలువపువ్వు సెంటర్ వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్నవారని తెలిపారు. గతంలో 'చేయూత' కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని ప్రస్తావించారు. ట్రైసైకిళ్లతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి త్రీ వీలర్లను అందించామని గుర్తుచేశారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నామని స్పష్టం చేశారు. మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అనంతరం మండపేట మున్సిపాలిటీ వద్ద ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో దివ్యాంగులతో కలసి ఎమ్మెల్యే వేగుళ్ల భోజనం చేశారు. తొలుత ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ మంగళగిరి బస్టాండ్ లో ప్రారంభించగా అనంతరం ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే లు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు, అధికారులు, మునిసిపల్ కమిషనర్ టీవీ రంగారావు, ఎంపిడిఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారానికి ఎంపికైన పసుపులేటి అయ్యప్పస్వామి



**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి18,** ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉగాది పురస్కారానికి ముక్కామల గ్రామానికి చెందిన పసుపులేటి అయ్యప్పస్వామి గరగ నృత్య విభాగంలో ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం విభాగంలోని యూత్ అడ్వాన్స్మెంట్ సాంస్కృతిక శాఖ ఉగాది పురస్కారాలను కళారత్న విభాగంలో 40 మందికి, సాంస్కృతిక విభాగంలో 124 మందికి ఉగాది పురస్కారాలను ప్రకటించింది. విజయవాడలో జరిగే ఉగాది సంబరాల్లో ఈ అవార్డును అయ్యప్పస్వామి అందుకోనున్నారు. కళారత్న పురస్కారాలకు సంబంధించి రూ.50 వేల నగదు, హంస ప్రతిమ బహుకరించి సన్మానించనున్నారు. ఉగాది పురస్కారంగా రూ.10 వేల నగదును, మెమొంటో జారీ చేస్తారు.

## మాస్టర్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉగాది వేడుకలు..

**కరస్పాండెంట్ ధనలక్ష్మి,భాగ్య జ్యోతి ఆధ్వర్యంలో..**






**కోరుకొండ, పెన్ పవర్, మార్చి** : కోరుకొండ జంబుపట్నం రోడ్ లో ఉన్న మాస్టర్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉగాది వేడుకలు కరస్పాండెంట్ ధనలక్ష్మి, భాగ్య జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి ఎలా తయారు చేయాలి వాటి రుచులు గురించి విద్యార్థులకు టీచర్స్ వివరించారు. అనంతరం టీచర్స్ ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన 'దివ్యాంగ శక్తి' పథకం...

**ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు....**




**అమలాపురం/ అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 18:** దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా, ఆత్మగౌ రవంతో జీవనాన్ని వెలిబు చ్చేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద దివ్యాంగ శక్తి దివ్యాంగుల ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగి స్తూ సమాజం లో అత్యంత విభిన్న ప్రతిభా వంతులైన, పట్టుద ల కలిగిన దివ్యాంగ సోదర సోదరీమణుల కోసం దివ్యాంగ శక్తిపథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిం దన్నా రు. మహిళలకోసం ఉద్దేశించిన స్త్రీ శక్తి బస్సుల్లో కూడా దివ్యాం గులు ఉచితంగా ప్రయా ణించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు.
అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ఈ పథకం దివ్యాంగుల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమన్నారు.
ఈ పథకం కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదు ఆర్థిక భారం తగ్గించ డం, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ బస్సుల్లో దివ్యాం గులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి రవాణా ఖర్చులు పూర్తిగా తగ్గు తాయన్నారు. విద్య, ఉపా ధి మరియు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే దివ్యాంగులకు రవాణా ఒక అడ్డంకి కాకూడదనే ఉద్దే శంతో ప్రభుత్వం దీనిని రూపొందించిందని మెట్ల రమణబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో స్వేచ్ఛగా తిరగగలిగినప్పుడే నిజ మైన అభివృద్ధి సాధ్యమ వుతుందన్నారు. వైకల్యం శరీరానికే కానీ, వారి సంకల్పానికి కాదని ప్రతి అడుగులో రాష్ట్ర ప్రభు త్వం దివ్యాంగులకు తోడుగా అండగా ఉం టుందన్నారు. దివ్యాంగ శక్తి కార్డులను పొంది, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు మనందరం కలిసి అడ్డం కులు లేని, అందరికీ సమాన అవకాశాలు లభించే నవ సమాజాన్ని నిర్మిద్దామన్నారు. దివ్యాంగులతో కలిసి జాయింట్ కలెక్టర్ అధికారులు బస్సులో పయనించారన్నారు. ప్రయాణం ముగిశాక దివ్యాం గుల కోసం ప్రత్యేకంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేశారన్నారు. ప్రజా ప్రతిని ధులు అధికారులు దివ్యాం గులతో కలిసి బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో కలిసి భోజనం చేశారన్నారు. ఇప్పటికే ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం విజయవంతంగా కొనసాగుతోందని, ఈ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేశారని ఇప్పుడు దివ్యాంగ శక్తి ద్వారా మరో కీలక వర్గానికి భరోసా కల్పించిం దన్నారు.ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, యాళ్ల దొరబాబు, అధికారి జయలక్ష్మి, నల్లా స్వామి,ఆశెట్టి ఆదిబాబు, తిక్కిరెడ్డి నేతాజీ, చింతా శంకర్ మూర్తి, డిపో మేనేజర్ డిఎల్ఎన్ శర్మ, డిటిఓ డి శ్రీనివాస రావు డిఆర్డిఏ పిడి డి రాంబాబు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి సాయిరాం కొంకాపల్లి హరి మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ రాజశేఖర్ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు